


epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

సంపుటి : 18 సంచిక : 383 | 30-03-2026 సోమవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 12 వెల : రూ.1.00


## తల్లిదండ్రుల సంరక్షణ చట్టం బిల్లుకు

# అసెంబ్లీ ఆమోదం

- తల్లిదండ్రుల హక్కులు కాపాడాలనే.
- తల్లిదండ్రుల కోసం సామాజిక బాధ్యతగా చట్టం తీసుకు వచ్చా
- ఆత్మీయతకు సంబంధించిన అంశంపై బిల్లు తేవడం బాధాకరమే
- తల్లిదండ్రులకు అండగా నిలవాలనే ఈ చట్టం
- సీఎం రేవంత్ రెడ్డి





తల్లిదండ్రుల సంరక్షణ చట్టం బిల్లుకు తెలంగాణ అసెంబ్లీ ఆది వారం ఆమోద ముద్ర వేసింది. దాంతో ప్రభుత్వ ఉద్యోగుల జవాబుదారీతనం బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపినట్లు అయింది. తల్లిదండ్రులను పట్టించుకోని ఉద్యోగి వేతనం నుంచి.. రూ.10 వేల వరకు నేరుగా తల్లిదండ్రుల ఖాతాలో జమయ్యేలా ఈ బిల్లును తీసుకువచ్చారు. ఈ చట్టం పరిధిలోకి ఉద్యోగులు, ప్రజాప్రతి నిధులను తీసుకువస్తూ ఈ బిల్లుకు ఆమోద ముద్ర వేశారు.

వార్త 2లో



### అమెరికాకు భారీ

## ఎదురుదెబ్బ.. అవాక్స్ విమానం ధ్వంసం

ఇరాన్ మిసైల్ దాడుల్లో ఇటీవల అమెరికాకు చెందిన కీలక నిఘా విమానం ఒకటి ధ్వంసమైనట్టు వార్తలు వెలువడ్డాయి. మార్చి 27న సౌదీలోని ప్రిన్స్ సుల్తాన్ వైమానిక స్థావరంపై ఇరాన్ జరిపిన దాడిలో ఈ-3 సెంట్రీ ఎయిర్‌బోర్న్ వార్నింగ్ అండ్ కంట్రోల్ సిస్టమ్ (అవాక్స్) అనే నిఘా విమానం ధ్వంసమైనట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఇందుకు సంబంధించిన చిత్రాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి

వార్త 2లో

### సీఎం రేవంత్ రెడ్డితో మేనకా

## గాంధీ బృందం భేటీ..

ఏఏ అంశాలపై చర్చించారంటే..






తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కేంద్ర మాజీ మంత్రి మేనకా గాంధీ బృందం భేటీ అయ్యింది. రాష్ట్రంలో వీధికుక్కల నిర్వహణ, గోసంరక్షణ వంటి అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ట్రై మున్సిపల్ కార్పొరేషన్ల కమిషనర్లు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని మున్సిపాలిటీల పరిధిలో వీధికుక్కల నిర్వహణ, గోసంరక్షణ చర్యలను మేనకా గాంధీకి సీఎం రేవంత్ రెడ్డి, అధికారులు వివరించారు.

### హరీశ్‌తో జాగ్రత్తగా ఉండాలని

## కేటీఆర్‌కు సీఎం సలహా: బండి సంజయ్

2






## పోలీసులపై దాడి.. ఇద్దరు వ్యక్తుల అరెస్ట్

నగరంలోని మెహిదీపట్నంలో పోలీసులపై దాడి ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మాసబ్ ట్యాంక్ పరిసర ప్రాంతంలో ఆదివారం తెల్లవారు జామున సుమారు 3 గంటల సమయంలో ఈ ఘట న చోటుచేసుకుంది. అనుమానాస్పదంగా తిరుగ ుతున్న ఇద్దరు వ్యక్తులను క్యాట్ వింగ్‌కు చెందిన కానిస్టేబుళ్లు ఆపి ప్రశ్నించగా.. వాగ్వాదానికి దిగారు.

వార్త 2లో



2

## మంత్రి పొంగులేటిని తొలగించాల్సిందే : కేటీఆర్

మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కుటుంబ స్కామ్ బయటపడడంతో ప్రభుత్వం బిత్తరపోయిందని బీఆర్ ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు.

## విచారణకు సిద్ధమా.. సిఎం రేవంత్ రెడ్డికి హరీశ్ రావు సవాల్



హైదరాబాద్:

సిఎం రేవంత్ రెడ్డికి బిఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు సవాల్ విసిరారు. తన తమ్ముడు, బావమరిదిపై సిఎం ఆరోపణలు చేశారని.. సిఎం తమ్ముడు, బావమరిదిపై అవినీతి ఆరోపణలు ఉన్నాయని హరీశ్ అన్నారు. తన తమ్ముడు, బావమరిదిపై విచారణకు తాను సిద్ధంగా ఉన్నానని.. సిఎం తమ్ముడు, బావమరిదిపై విచారణకు రేవంత్ సిద్ధంగా ఉన్నారా అని ప్రశ్నించారు. హౌసింగ్ కమిటీ కాదు.. సిబిసిఐడి కాదు.. సిట్టింగ్ జడ్జితో విచారణకు తాను సిద్ధమని.. సిఎం సిద్ధంగా ఉన్నారా.. అని అడిగారు. "మంత్రి పొంగులేటిని కాపాడేందుకు వంద అబద్ధాలు ఆడి రేవంత్ దొరికిపోయారు. ఏ పని కోసం నేనెప్పుడు పొంగులేటికి ఫోన్ చేయలేదు. పొంగులేటి కంపెనీ అవినీతి పాల్పడిందని అందరికీ అర్థమైంది. తప్పు జరిగిందని సిఎం, మంత్రి అసెంబ్లీలోనే ఒప్పుకున్నారు. సిఎం, పొంగులేటి మధ్య లావాదేవీలు ఉంటాయి. వాళ్లు భూములను చెరిసగం పంచుకుంటారు. సభా సంఘం వేస్తే అన్నీ బయటకు వస్తాయని భయపడుతున్నారు. కోటి ఎకరాలు నిషేధిత జాబితాలో చేర్చి బేరం కుదిరితే తొలగిస్తున్నారు" అని హరీశ్ రావు ఆరోపించారు.

## కడియం శ్రీహరి.. మచ్చలేని నాయకుడు: సిఎం రేవంత్



ఎమ్మెల్యే కడియం శ్రీహరి నీతి, నిబద్ధతను దేశంలో ఎవరు ప్రశ్నించలేరని.. ఆయన మచ్చలేని నాయకుడని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మాజీ సిఎం కెసిఆ ర్‌కు సమానంగా కడియం శ్రీహరి ప్రజా జీవితం నుంచి వచ్చారన్నా రు. ఆదివారం అసెంబ్లీ సమావే శాల సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతుండగా గన్‌తో కాల్చి పడేస్తానంటూ సైగలు చేయడంతో ఏ పార్టీలో ఉన్నావని ప్రశ్నించారు. కౌశిక్ రెడ్డి ప్రవర్తనపై సిఎం రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. "బిఆర్ఎస్ సభ్యుడి ప్రవర్తన సమర్థనీయమా? అని కెటిఆర్, హరీష్ రావును అడుగుతున్నా. అసభ్యకరంగా, అసహ్యంగా ప్రవర్తిస్తే సమర్థిస్తారా?. ఇది మీ పార్టీ విధానమా?. కెసిఆర్‌ను అవమానిస్తే మీరు ఊరుకుం టారా?. కడియంకు జరిగిన అవమానమే కెసిఆర్‌కు ఎదురైతే పరిస్థితి ఏంటి?" అని ప్రశ్నించిన సిఎం రేవంత్.. కౌశిక్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు విజ్ఞప్తి చేశారు.



## బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై సస్పెన్షన్ వేటు వేసిన స్పీకర్..

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలకు అడ్డుపడుతున్నారంటూ బీఆర్ఎస్ ఎమట?మ్మెల్యేలం దరిపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సస్పెన్షన్ వేటు వేశారు. సమావేశాలు ముగిసే వరకు వారిపై సస్పె న్షన్ కొనసాగేలా కీలక నిర్ణయం తీసుకున్నారు.

# తల్లిదండ్రుల సంరక్షణ చట్టం బిల్లుకు అసెంబ్లీ ఆమోదం

**తల్లిదండ్రుల హక్కులు కాపాడాలనే.**

**తల్లిదండ్రుల కోసం సామాజిక బాధ్యతగా చట్టం తీసుకు వచ్చా**

**ఆత్మీయతకు సంబంధించిన అంశంపై బిల్లు తేవడం బాధాకరమే**

**తల్లిదండ్రులకు అండగా నిలవాలనే ఈ చట్టం**

**సీఎం రేవంత్ రెడ్డి**

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

తల్లిదండ్రుల సంరక్షణ చట్టం బిల్లుకు తెలంగాణ అసెంబ్లీ ఆదివారం ఆమోద ముద్ర వేసింది. దాంతో ప్రభుత్వ ఉద్యోగుల జవాబుదారీతనం బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపినట్లు అయింది. తల్లిదండ్రులను పట్టించుకోని ఉద్యోగి వేతనం నుంచి.. రూ.10 వేల వరకు నేరుగా తల్లిదండ్రుల ఖాతాలో జమయ్యేలా ఈ బిల్లును తీసుకువచ్చారు. ఈ చట్టం పరిధిలోకి ఉద్యోగులు, ప్రజాప్రతినిధులను తీసుకువస్తూ ఈ బిల్లుకు ఆమోద ముద్ర వేశారు.



**తల్లిదండ్రుల హక్కులు కాపాడాలనే.. సీఎం**

తల్లిదండ్రుల సంరక్షణ చట్టం బిల్లుపై తెలంగాణ అసెంబ్లీలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తల్లిదండ్రుల కోసం సామాజిక బాధ్యతగా చట్టం తీసుకు వచ్చామన్నారు. తల్లిదండ్రుల హక్కులు కాపాడాలనే చట్టం తెచ్చామని స్పష్టం చేశారు. సమాజం తలదించుకునేలా కొందరు పిల్లలు వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆత్మీయతకు సంబంధించిన అంశంపై బిల్లు తేవడం బాధాకరమేనని తెలంగాణ సీఎం పేర్కొన్నారు. పిల్లలు భక్తితో కాకపోయినా భయంతోనైనా.. తల్లిదండ్రులను చూసుకోవాలన్నదే తమ ప్రయత్నమని స్పష్టం చేశారు. పిల్లల కోసం తల్లిదండ్రులు తమ శక్తినంతా ధారపోస్తారని వివరించారు. పిల్లలు మాత్రం రెక్కలు వచ్చాక తల్లిదండ్రులను పట్టించుకోవట్లేదని మండిపడ్డారు. తల్లిదండ్రులకు అండగా నిలవాలనే ఈ చట్టం తీసుకొచ్చామని సీఎం రేవంత్ వివరించారు. తల్లిదండ్రుల యోగక్షేమాలు చూడని వారిని సామాజికంగా బహిష్కరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. 2007లో వృద్ధుల కోసం కేంద్రం ఒక చట్టం తీసుకొచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. కేంద్ర చట్టం ప్రకారం తల్లిదండ్రులకు రూ.10 వేలకు మించకుండా ఇవ్వాలని అందులో ఉందని తెలిపారు. అందుకే తాము తెచ్చిన చట్టంలో రూ.10 వేల నిబంధన పెట్టినట్లు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. తాము తెచ్చిన చట్టం ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమే కాదు.. ప్రజా ప్రతినిధులకూ సైతం వర్తిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ చర్చలో రామాయణంలోని శ్రావణకుమారుడి కథతోపాటు రేమాండ్స్ సంస్థ మాజీ అధినేత విజయ్ పథ్ సింఘానియా జీవితంలో చోటు చేసుకున్న పరిణామాలను సీఎం రేవంత్ రెడ్డి సోదాహరణగా వివరించారు.

## అమెరికాకు భారీ ఎదురుదెబ్బ.. అవాక్స్ విమానం ధ్వంసం

ఇంటర్నెట్ డెస్క్: అక్షరకలం ప్రతినిధి

ఇరాన్ మిసైల్ దాడుల్లో ఇటీవల అమెరికాకు చెందిన కీలక నిఘా విమానం ఒకటి ధ్వంసమైనట్టు వార్తలు వెలువడ్డాయి. మార్చి 27న సౌదీలోని ప్రిన్స్ సుల్తాన్ వైమానిక స్థావరంపై ఇరాన్ జరిపిన దాడిలో ఈ–3 సెంట్రీ ఎయిర్‌బోర్న్ వార్నింగ్ అండ్ కంట్రోల్ సిస్టమ్ (అవాక్స్) అనే నిఘా విమానం ధ్వంసమైనట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఇందుకు సంబంధించిన చిత్రాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి

### ఏమిటీ అవాక్స్ విమానం?

గగనతలంలో శత్రుదేశ విమానాలు, మిసైల్స్ వంటి వాటిపై నిఘా పెట్టేందుకు ఈ విమానం ఉపయోగపడుతుంది. 1970ల్లో అమెరికా దీన్ని అభివృద్ధి చేసింది. ఈ విమానం దాదాపు 250 మైళ్ల వరకూ రాడార్ కవరేజీని ఇస్తుంది. కేవలం నిఘా విమానంగానే కాకుండా ఇది కమాండ్ కంట్రోల్ సెంటర్ కూడా పనిచేస్తుందని రక్షణ రంగ నిపుణులు చెబుతున్నారు. ఒక్కో విమానం ఖరీదు దాదాపు 700 మిలియన్ డాలర్ల వరకూ ఉంటుందని సమాచారం. ఇరాన్ జరిపిన తాజా దాడిలో అవాక్స్‌తో పాటు పలు కేసీ–135 ఏరియల్ రీఫ్యూలింగ్ టాంకర్లు కూడా దెబ్బతిన్నట్టు సమాచారం. ఈ విమానాల సాయంతో యుద్ధ విమానాలకు గాల్లో ఉండగానే ఇంధనాన్ని నింపుతారు.అవాక్స్ విమానం ధ్వంసం కావడంతో అమెరికా మిలిటరీ చర్యల మధ్య సమన్వయంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. గగనతల దాడులు చేయడం, శత్రుదేశ మిసైల్స్‌ను సమర్థవంతంగా ట్రాక్ చేయడంలో సవాళ్లు ఎదురుకావచ్చని అంటున్నారు. ఇక కొత్త అవాక్స్ విమానాన్ని సిద్ధం చేయడం కూడా అమెరికాకు కాస్త ఆలస్యమయ్యే చాన్స్ ఉందని అంటున్నారు.

## సీఎం రేవంత్ రెడ్డితో మేనకా గాంధీ బృందం భేటీ..

### ఏఏ అంశాలపై చర్చించారంటే..

హైదరాబాద్:అక్షరకలం ప్రతినిధి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కేంద్ర మాజీ మంత్రి మేనకా గాంధీ బృందం భేటీ అయ్యింది. రాష్ట్రంలో వీధికుక్కల నిర్వహణ, గోసంరక్షణ వంటి అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ట్రై మున్సిపల్ కార్పొరేషన్ల కమిషనర్లు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని మున్సిపాలిటీల పరిధిలో వీధికుక్కల నిర్వహణ, గోసంరక్షణ చర్యలను మేనకా గాంధీకి సీఎం రేవంత్ రెడ్డి, అధికారులు వివరించారు.మున్సిపాలిటీల పరిధిలో వీధి కుక్కలకు స్టెరిలైజేషన్ వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు అధికారులు. గోసంరక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే ప్రణాళికలు రూపొందించిందని మేనకా బృందానికి ముఖ్యమంత్రి రేవంత్ తెలిపారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం ఎన్కేపల్లిలో అత్యాధునిక సౌకర్యాలతో గోశాల నిర్మాణానికి ఇప్పటికే శంకుస్థాపన చేసినట్లు తెలిపారు.రాష్ట్రంలో వివిధ ప్రాంతాలు, ఆలయాల సమీపంలో గోశాలల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వెల్లడించారు రేవంత్. ఈ సందర్భంగా జంతు సంరక్షణ విషయంలో తెలంగాణ ప్రభుత్వ చర్యలపై మేనకా గాంధీ సంతృప్తి వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సర్కార్ కృషిని ప్రశంసిస్తూ అధికారులు, సీఎం రేవంత్ రెడ్డిని అభినందించారు.

## పోలీసులపై దాడి.. ఇద్దరు వ్యక్తుల అరెస్ట్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

నగరంలోని మెహిదీపట్నంలో పోలీసులపై దాడి ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మాసబ్ ట్యాంక్ పరిసర ప్రాంతంలో ఆదివారం తెల్లవారు జామున సుమారు 3 గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను క్యాట్ వింగ్‌కు చెందిన కానిస్టేబుళ్లు ఆపి ప్రశ్నించగా.. వాగ్వాదానికి దిగారు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం..అబ్దుల్ రెహమాన్, మహమ్మద్ అలీ ఖాద్రి అనే ఇద్దరు యువకులు అనుమానాస్పదంగా సంచరిస్తుండటంతో వారిని నిలదీశారు. అయితే, వారిని ప్రశ్నించినందుకు ఆగ్రహించిన నిందితులు ఒక్కసారిగా రెచ్చిపోయి పోలీసులపై దాడికి దిగారు. కర్రలు, రాళ్లతో కానిస్టేబుళ్లపై దాడి పాల్పడ్డారు. అయినప్పటికీ అప్రమత్తంగా వ్యవహరించిన పోలీసులు దాడికి పాల్పడిన ఇద్దరు నిందితులను చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని మెహిదీపట్నం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. నగరంలో రాత్రి వేళల్లో అనుమానాస్పద వ్యక్తులపై కట్టుదిట్టమైన నిఘా కొనసాగుతుందని, విధుల్లో ఉన్న పోలీసులపై దాడి చేయడం తీవ్రమైన నేరమని అధికారులు హెచ్చరించారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు దర్యాప్తులో వెల్లడికానున్నాయి.

## హరీశ్‌తో జాగ్రత్తగా ఉండాలని కేటీఆర్‌కు సీఎం సలహా: బండి సంజయ్

హైదరాబాద్,

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో సీఎం రేవంత్ రెడ్డి కుమ్మక్కయ్యారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన ఆరోపణలు చేశారు. అందుకే కేటీఆర్‌పై ఉన్న అవినీతి కేసుల జోలికి సీఎం రేవంత్ రెడ్డి పోవడం లేదని ఆరోపించారు. కల్వకుంట్ల కవిత, కేటీఆర్‌లకు సయోధ్య కుదుర్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి మధ్యవర్తి పాత్ర పోషిస్తున్నరని వ్యంగ్యంగా అన్నారు. హరీశ్ రావును మాత్రమే లక్ష్యంగా చేసుకుని కాళేశ్వరంలోని కొంత భాగం అవినీతిపై మాత్రమే మాట్లాడుతు న్నారని పేర్కొన్నారు. కాళేశ్వరంలో జరిగిన రూ.లక్ష కోట్ల అవినీతిపై విచారణ జరిపితే మొత్తం బండారం బయపటపడుతుందనే భయంతోనే అన్నారం, సుందిళ్ల, మేడిగడ్డ అవినీతిపైనే విచారణకు పరిమితం అయ్యారని విమర్శించారు.ఆదివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఈ సందర్భంగా అసెంబ్లీలో కాళేశ్వరం అంశంపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించగా ఆయన పైవిధంగా స్పందించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కు రాజకీయాలు నడిపిస్తున్నాయని ఆరోపించారు. రేవంత్ రెడ్డి, కేటీఆర్ ఇద్దరూ ఒక్కటేనన్నారు. హరీశ్ రావుతో జాగ్రత్తగా ఉండాలని కేటీఆర్‌కు సీఎం రేవంత్ సలహా ఇస్తున్నారని చెప్పారు. కాళేశ్వరంతోపాటు హరీశ్‌పై ఉన్నంత పగ కేటీఆర్‌పై సీఎం రేవంత్‌కు లేదని తెలిపారు. అందుకే ఈ ఫార్ములా రేసులు, డ్రగ్స్, ఫాంహౌస్ కేసులపై సీఎం రేవంత్ మాట్లాడటం లేదని గుర్తు చేశారు. కేటీఆర్‌పై రేవంత్ చాలా ప్రేమ ఓలక పోస్తున్నాడని వ్యంగ్యంగా అన్నారు. భవిష్యత్తులో బీఆర్ఎస్‌తో కలిసి పోటీ చేయాలని సీఎం రేవంత్ భావిస్తున్నారని జోస్యం చెప్పారు. నూరు శాతం కేటీఆర్, రేవంత్ రెడ్డి ఒక్కటేనని బల్లగుద్ది స్పష్టం చేశారు.కేసీఆర్‌పై ఉన్న కోపం కూడా రేవంత్‌కు పోయిందన్నారు. ఇద్దరి మధ్య డీల్ కుదిరిందని చెప్పారు. అందుకే హరీశ్‌ను మాత్రమే లక్ష్యంగా చేస్తున్నారే తప్ప కేటీఆర్ గురించి మాట్లాడటం లేదని వివరించారు. అందుకే ఆలోచించుకోవాలంటూ హరీశ్‌కు సూచించారు. కేటీఆర్, రేవంత్ రెడ్డి ఒక్కటా? కాదా? అనేది ఆయనే తేల్చుకోవాలంటూ హరీశ్‌కు హితవు పలికారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై సస్పెన్షన్ వేటు వేసిన స్పీకర్..

హైదరాబాద్: అక్షరకలం ప్రతినిధి

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలకు అడ్డుపడుతున్నారంటూ బీఆర్ఎస్ ఎమట?మ్మెల్యేలందరిపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సస్పెన్షన్ వేటు వేశారు. సమావేశాలు ముగిసే వరకు వారిపై సస్పెన్షన్ కొనసాగేలా కీలక నిర్ణయం తీసుకున్నారు. బడ్జెట్‌పై చర్చను అడ్డుకుంటున్నారని వారిపై స్పీకర్ సీరియస్ అయ్యారు.సభకు ఆటంకం కలగించవద్దని పలుమార్లు విజ్ఞప్తి చేసినా బీఆర్ఎస్ నేతలు పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు బీఆర్ఎస్ నేతలందరినీ ఈ సెషన్ మొత్తం సస్పెన్షన్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. సభ నుంచి బయటకు వెళ్లిన కారు పార్టీ ఎమ్మెల్యేలంతా తెలంగాణ భవన్‌కు వెళ్లారు. మరికాసేపట్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ ప్రెస్ మీట్ నిర్వహించనున్నారు.కాగా, హైదరాబాద్‌లో రాఘవ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ అక్రమంగా మైనింగ్ చేస్తోందని.. అది మంత్రి పొంగులేటికి చెందిన కంపెనీ అని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. దీనిపై వెంటనే ప్రతి పక్ష నేత ఆధ్వర్యంలో సభా సంఘం ఏర్పాటు చేసి సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని డిమాండ్ చేస్తోంది. నిన్నటి నుంచి సభలో దీనిపై గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. నేడు కూడా కారు పార్టీ ఎమ్మెల్యేలు స్పీకర్ పోడియం వద్ద వెళ్లి పెద్దఎత్తున నినాదాలు చేశారు. దీంతో సభను అడ్డుకుంటున్నారంటూ స్పీకర్ వారిపై సస్పెన్షన్ వేటు వేశారు.

## మంత్రి పొంగులేటిని తొలగించాల్సిందే: కేటీఆర్

మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కుటుంబ స్కామ్ బయటపడడంతో ప్రభుత్వం బిత్తరపోయిందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. అక్రమం జరగడం వాస్తవమేనని ముఖ్యమంత్రి ఒప్పుకున్నా రని, అయినా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. ఆ అవినీతిలో తనకు కూడా వాటా ఉన్నందునే ముఖ్యమంత్రి చర్య తీసుకోవడం లేదా అని ప్రశ్నించారు రాఘవ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీకి 2020 నుంచి 2022 వరకు పొంగులేటి చైర్మన్‌గా ఉన్నారని, సీఎం మాత్రం ఆ కంపెనీ పొంగులేటి దూరపు బంధువులదని చెబుతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. సీఎం రెండున్నర ఏళ్లుగా ప్రజలకు పనికివచ్చే ఒక పని కూడా చేయలేదని, అవినీతికి పాల్పడిన మంత్రిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని, మంత్రి కుటుంబాన్ని ఎందుకు కాపాడుతున్నారని ప్రశ్నించారు. మైనింగ్ పేరిట రాష్ట్రంలో ఎన్నో అక్రమాలు జరుగుతున్నాయని అన్నారు. కోకాపేట్‌లోని భాగ్యలక్ష్మి మైనింగ్ ముఖ్యమంత్రి బంధువులదని అన్నారు. వేల కోట్ల అవినీతి చేయకపోతే ఎందుకు సభను వాయిదా వేసుకున్నారని కేటీఆర్ ప్రశ్నించారు 280 ఎకరా లను తమ ప్రభుత్వం ఎల్ అండ్ టీ కంపెనీకి లీజుకు ఇచ్చిందని, ఆ భూమిని కూడా కొట్టేయడానికి దండుపాల్యం బ్యాచ్ కుట్ర పన్నుతోందని ఆరోపించారు. ఎల్ అండ్ టీ సీఎఫ్ఓను జైలులో వేస్తామని బెదిరించారని అన్నారు. ఇది పెద్ద కుంభకోణమని, ప్రభుత్వం వినకపోతే గవర్నర్‌ను కలిసి ఫిర్యాదు చేస్తామన్నారు. మంత్రి పొంగులేటిని పదవి నుంచి తొలగించాల్సిందేనని డిమాండ్ చేశారు.

## తిరుమలలో శ్రీవారి సర్వదర్శనానికి 8 గంటల సమయం

తిరుమల శ్రీవారి దర్శనానికి నిన్న భక్తులు పోటెత్తారు. వారాంతం కావడంతో కొండపై భక్తుల రద్దీ అధికంగా ఉంది. శనివారం (మార్చి 28) ఒక్కరోజే 82,040 మంది భక్తులు శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నట్లు అధికారులు తెలిపారు.భక్తులు భక్తిశ్రద్ధలతో సమర్పించిన కానుకల ద్వారా శ్రీవారి హుండీ ఆదాయం రూ. 3.18 కోట్లుగా నమోదైంది. అలాగే, 31,606 మంది భక్తులు స్వామివారికి తలనీలాలు సమర్పించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు.ప్రస్తుతం వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని 26 కంపార్ట్‌మెంట్లు పూర్తిగా నిండిపోయాయి. సర్వదర్శనం టోకెన్లు లేని భక్తులకు స్వామివారి దర్శనానికి సుమారు 8 గంటల సమయం పడుతుందని అంచనా.

## గల్ఫ్ ప్రాంతాన్ని సురక్షితంగా దాటిన రెండు భారత నౌకలు



హైదరాబాద్: అక్షరకలం ప్రతినిధి

గల్ఫ్ ప్రాంతం నుంచి రెండు భారీ ఎల్పీజీ క్యారియర్లు సురక్షితంగా భారత్ తీరం వైపు ప్రయాణిస్తున్నాయి. బీడబ్ల్యూ టీవైఆర్, బీడబ్ల్యూ ఈఎల్ఎమ్ అనే ఈ నౌకల్లో సుమారు 94,000 మెట్రిక్ టన్నుల ఎల్పీజీ ఉంది. ఈ మేరకు ఆదివారం కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది.మంత్రిత్వ శాఖ వివరాల ప్రకారం, బీడబ్ల్యూ టీవైఆర్ నౌక మార్చి 31న ముంబైకి, బీడబ్ల్యూ ఈఎల్ఎమ్ నౌక ఏప్రిల్ 1న న్యూ మంగళూరుకు చేరుకోనున్నాయి. గల్ఫ్ ప్రాంతంలో పనిచేస్తున్న భారత నౌకలు, నావికుల భద్రతకు అన్ని రకాల చర్యలు తీసుకున్నామని, గత 24 గంటల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగలేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రస్తుతం పశ్చిమ పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో 18 భారత నౌకలు, 485 మంది భారత నావికులు ఉన్నట్లు తెలిపింది.డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ (డీజీ షిప్పింగ్), నౌకల యజమానులు, భారత రాయబార కార్యాలయాలతో కలిసి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తోంది. ఇందుకోసం ఏర్పాటు చేసిన డీజీ షిప్పింగ్ కంట్రోల్ రూమ్ 24ఐ7 పనిచేస్తోందని, ఇప్పటివరకు 942 మంది నావికులను సురక్షితంగా స్వదేశానికి తరలించడంలో సహాయపడిందని పేర్కొంది. గత 24 గంటల్లో నలుగురు నావికులను తరలించిన్నట్టు తెలిపింది.భారత్‌లోని అన్ని ఓడరేవుల్లో కార్యకలాపాలు సాధారణంగానే కొనసాగుతున్నాయని, ఎక్కడా రద్దీ లేదని మంత్రిత్వ శాఖ వెల్లడించింది. విదేశాంగ శాఖ, ఇతర సముద్రయాన భాగస్వాములతో కలిసి నావికుల సంక్షేమం, నిరంతరాయ సముద్ర కార్యకలాపాల కోసం కృషి చేస్తున్నట్లు తెలిపింది. గల్ఫ్, పశ్చిమాసియా ప్రాంతంలోని భారతీయుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, సహాయం కోసం ప్రత్యేక కంట్రోల్ రూమ్‌లు, 24ఐ7 హెల్ప్‌లైన్‌లు పనిచేస్తున్నాయని విదేశాంగ శాఖ వివరించింది.

## పాకిస్థాన్ ఇప్పుడు 'గౌరవనీయ మధ్యవర్తి'... ఇది కేంద్ర వైఫల్యమే: జైరాం రమేశ్

ఒకప్పుడు ఏకాకిగా ఉన్న పాకిస్థాన్‌కు, పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో అమెరికా నుంచి కొత్తగా గౌరవం, మధ్యవర్తి హోదా లభించడంపై కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించింది. ఇది ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వ విదేశాంగ విధాన వైఫల్యానికి నిదర్శనమని ఆరోపించింది.కాంగ్రెస్ సీనియర్ నేత, పార్టీ కమ్యూనికేషన్స్ ఇన్‌చార్జ్ జైరాం రమేశ్ మాట్లాడుతూ... గతంలో క్లింటన్, బుష్, ఒబామా, బైడెన్ వంటి అమెరికా అధ్యక్షులు పాకిస్థాన్‌తో కఠినంగా వ్యవహరించారని గుర్తుచేశారు. 2008 ముంబై ఉగ్రదాడుల తర్వాత అంతర్జాతీయంగా ఏకాకిగా మారిన పాక్‌కు ఇప్పుడు ట్రంప్ హయాంలో కొత్త ఆదరణ లభించిందన్నారు. "భారత్ సైనికపరంగా 'ఆపరేషన్ సిందూర్'లో విజయం సాధించినా, దాన్ని దౌత్యపరంగా సద్వినియోగం చేసుకోవడంలో మోదీ ప్రభుత్వం విఫలమైంది. విదేశాంగ మంత్రి జైశంకర్ మాటల్లో చెప్పాలంటే పాకిస్థాన్ ఇప్పుడు 'గౌరవనీయ మధ్యవర్తి'గా మారింది. ఇది మోదీ ప్రభుత్వ ఘోర వైఫల్యానికి నిదర్శనం" అని జైరాం రమేశ్ విమర్శించారు.కాంగ్రెస్ ఆరోపణలను బీజేపీ గట్టిగా తిప్పికొట్టింది. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ మాట్లాడుతూ... ప్రధాని మోదీ దేశ ఆత్మగౌరవాన్ని కాపాడుతూ తన కర్తవ్యాన్ని నిర్వర్తిస్తున్నారని, కానీ కాంగ్రెస్ నిరంతరం దేశాన్ని తప్పుదోవ పట్టిస్తోందని మండిపడ్డారు. పాకిస్థాన్‌ను 'దళారీ' అని పిలిచినందుకు విదేశాంగ మంత్రి జైశంకర్‌ను ఆయన అభినందించారు.ఇటీవల మార్చి 25న జరిగిన అఖిలపక్ష సమావేశంలో విదేశాంగ మంత్రి జైశంకర్ మాట్లాడుతూ "భారత్ ఎప్పటికీ 'దళారీ' దేశంగా ఉండబోదు" అని వ్యాఖ్యానించారు. ఇప్పుడు ఇదే 'దళారీ' పదం చుట్టూ కాంగ్రెస్, బీజేపీ మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది.

# వంతారా ఎంతో వింతేరా! ..


## వింతైన ఆ జంతు ప్రపంచం చూసొద్దాం రండి!

చిన్న పిల్లలకి సహజంగానే జంతువులంటే ఆకర్షణ ఉంటుంది. వాటితో చాలా తొందరగా బంధాన్ని ఏర్పరచుకోగలుగుతారు. వాళ్ల కథల్లోనూ కార్టూన్లలోనూ కూడా ఎప్పుడూ అవే ఉంటాయి. వాటికి ఎలాంటి కష్టమొచ్చినా అయ్యో అని బాధపడిపోతుంటారు.అయితే, అలాంటి ఓ పిల్లాడి అనుబంధమే నేడు 200 ఏనుగులు సహా 2000 దాకా జంతువులను కాపాడే ఓ వన్యప్రాణి సంరక్షణా కేంద్రం ఏర్పాటుకు కారణమైంది. కొన్ని వందల మంది డాక్టర్లు, నిపుణులు వాటి బాగోగులు చూసుకునే బాటయింది. రిలయన్స్ సంస్థల అధినేత ముకేశ్ అంబానీ కుమారుడు అనంత్ అంబానీనే ఆ పిల్లవాడు. ఇక, వింతైన ఆ జంతు ప్రపంచమే గుజరాత్ రాష్ట్రపు జామ్ నగరలో ఉన్న 'వంతారా జూ'!అనంత్ అంబానీకి పన్నెండేండ్ల వయసులో తల్లి నీతాతో కలిసి ఓ ఊరికి వెళుతున్నాడు. అందమైన చెట్లు, పరిగెడుతున్నాయా అనిపించే ఊళ్లూ చూస్తూ కూర్చున్నాడు అనంత్. అదే దారిలో ఓ ఏనుగు పిల్ల కనిపించిందతనికి. ఇంకేం, ఎగిరి గంతేసినంత పనిచేశాడు. కానీ పరిశీలించి చూస్తే పాపం అది ఎంతో ఇబ్బందిగా నడుస్తున్నది. మావటి వాడు దాన్ని ఎలాగోలా తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తున్నాడు.







అది చూసిన అనంత్ మనసు చలించిపోయింది. 'పాపం కదా అమ్మా%ౌ% మనం పెంచుకుందామా దాన్ని' అని అడిగాడు. 'సరే నువ్వు జాగ్రత్తగా చూసుకుంటావా మరి'%ౌ%అని అడిగింది తల్లి. 'అవునమ్మా%ౌ% నేను దాన్ని బాగా చూసుకుంటాను%ౌ%' అని చెప్పాడా పిల్లవాడు.అలా ఆ ఏనుగు పిల్ల అనంత్ దగ్గరికి చేరింది. 'దాన్ని తీసుకున్నప్పటికి కనీసం అది ఏం తింటుందో కూడా తెలీదు' అని చెబుతాడు అనంత్. 'మావటి వాడు ఏం చెబితే అదే పెట్టేవాళ్లం. దానికి ఏమైనా అయితే చికిత్స చేయించడానికి కూడా పెద్దగా నిపుణులు అందుబాటులో లేరు. అయితే ఇన్నాళ్లలో మేం చాలా నేర్చుకున్నాం. ఆ ఒక్క ఏనుగే కాదు, ఎన్నో ఆపదలో ఉన్న జంతువులు మా దగ్గర వచ్చి చేరాయి.మరెన్నో గాయాల పాలై, ప్రాణాపాయంలో ఉన్న జీవులు ఇక్కడ కోలుకుని ఆనందంగా ఆడుకుంటున్నాయి. వాటికోసం ఎంతో పరిశోధనలు చేసి వందల సంఖ్యలో నిపుణుల్ని నియమించాం. విభిన్న జాతుల జంతువులు ఇక్కడి అడవిలో చక్కగా తిరుగుతూ ఉండటం చూస్తే ఎవరికైనా ఆనందం కలుగుతుంది'%ౌ% అని తన ఈ ముందడుగు గురించి చెబుతాడు అనంత్. ఇంతకీ వంతారా అంటే ఏమిటో చెప్పలేదు కదూ%ౌ% స్టార్ ఆఫ్ ద ఫారెస్ట్%ౌ% అడవి చుక్క అని అర్థం!వంతారాలో మొత్తం 43 విభిన్న జాతులకు చెందిన 2000 దాకా జంతువులు ఉన్నాయి. అందులో 200 ఏనుగులు ఉన్నాయి. మంచు చిరుతలు, తెల్ల పులులతో పాటు విభిన్న రకాల చిరుతలు, పులులు, సింహాలు ఇక్కడ తిరుగుతుంటాయి. అనేక రకాల పాములు, మొసళ్లు, జిరాఫీలు, జీబ్రాలు, హిప్పోలుభారత్ సహా ప్రపంచంలోని విభిన్నప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చి చేరాయి. అంతేకాదు, అంతరించిపోతున్న జాతులుగా ఉన్న దేవాంగ పిల్లి, బట్టమేక పిట్ట, రాబందు, ఒకాపి, కారకల్ లాంటి జంతు, పక్షుజాతులెన్నో ఇక్కడ తమ ఉనికిని పెంపొందించుకునేందుకు ప్రయత్నం చేస్తున్నాయి. గుజరాత్ రాష్ట్రంలోని జామ్ నగర్‌లో మొత్తం 3000 ఎకరాల్లో ఉన్న దీనిలో ఈ జీవులన్నీ తమ కోసం కేటాయించిన విశాలమైన ప్రాంగణాల్లో సంచరిస్తుంటాయి.అడవుల నరికివేత వల్ల తమ స్థావరాలను కోల్పోవడం, వేట, స్మగ్లింగ్%ౌ%లాంటి రకరకాల ప్రమాదాలకు గురయిన జంతువులే ఇవన్నీ. వేరువేరు ఆరోగ్య సమస్యలతో వచ్చే వాటిని ఇక్కడి నిపుణులైన వైద్యులు పరిశీలిస్తారు. ప్రపంచంలోనే అగ్రశ్రేణి వైద్యులు, జంతు సంరక్షణ నిపుణులతో పాటు న్యూట్రీషనిస్టులు, పాథాలజిస్టుల్లాంటి 500 మంది అంకిత భావం కలిగిన నిపుణుల బృందం వీటి జబ్బులు, గాయాలను నయం చేసేందుకు పనిచేస్తున్నది.క్రూర జంతువులా, సాధు జంతువులా, సరీసృపాలా అన్నదాన్ని బట్టి అన్ని జంతువులకూ స్వేచ్ఛగా సంచరించేందుకు సరిపడా స్థలాన్ని కేటాయిస్తారు. వీటి బాగోగులు ఎప్పటికప్పుడు జాగ్రత్తగా చూసుకునేందుకు 2100 మంది దాకా ఉద్యోగులు ఉన్నారు. 75 యానిమల్ అంబులెన్సులు కూడా ఉన్నాయిక్కడ.వంతారాలో ప్రధాన ఆకర్షణ ఏనుగులే. ఇక్కడ ఉండే 200కు పైగా గజరాజుల సంరక్షణ కోసం 25000 చదరపు అడుగుల్లో ఆసుపత్రి కట్టారు. ఇది ప్రపంచంలోనే అతి పెద్దది. భారీగా ఉండే ఈ జంతువులకు ఆర్థరైటిస్‌లాంటి ఎముకల సమస్యలు ఏర్పడుతుంటాయి. దానికి హైడ్రోథెరపీ అని చేస్తారు. కాళ్ల సమస్యలు, కీళ్ల నొప్పులు ఉండే ఏనుగులు ఇక్కడి హైడ్రోథెరపీ పూల్స్‌లో కొన్ని గంటల పాటు సేదతీరి, సాంత్వన పొందుతుంటాయి.ఇవికాక, ముల్తానీ మట్టి మసాజ్, జకుజీ (బాత్ టబ్ థెరపీ)లాంటివీ వీటి కోసం ఏర్పాటు చేశారు. ఇక, ఇందులో నివసించే జంతువుల ఆరోగ్య పరీక్షల కోసం, శస్త్ర చికిత్సలు, ఇతర చికిత్సల కోసమూ ఏర్పాట్లున్నాయి. ఎక్కడికి కావాలంటే అక్కడికి తీసుకువెళ్లగలిగే పోర్టబుల్ ఎక్స్-రే, లేజర్ మెషీన్‌లు, సీటీ, ఎంఆర్ఐ యంత్రాలు, ఐసీయూ, డయాలిసిస్ కేంద్రం, పాథాలజీ ల్యాబ్, ఆపరేషన్ థియేటర్లు, హైపర్ బారిక్ ఆక్సిజన్ ఛాంబర్లు ఉంటాయి. అల్ట్రాసౌండ్, ఎండోస్కోపీలాంటివి పరీక్షలు చేసే పరికరాలూ ఇక్కడ ఉన్నాయి.కేవలం జంతువులను కాపాడి ఆరోగ్యాన్ని బాగు చేయడమే కాదు, వాటి గురించిన పరిశోధనలు జరిపే ప్రత్యేక విభాగమూ వంతారాలో ఏర్పాటయింది. ఆపదలో ఉన్న జంతువుల సంరక్షణ కోసం ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్ (%×ఖజచీ%), వరల్డ్ వైల్డ్ లైఫ్ ఫండ్ ఫర్ నేచర్ లతో కలిసి పనిచేస్తున్నది వంతారా.వివిధ దేశాల్లోని జంతు సంరక్షణ కేంద్రాలతో పాటు ముఖ్యంగా మెక్సికో, వెనెజుల్లాలో ఉన్న రెస్క్యూ సెంటర్ల భాగస్వామ్యమూ ఉంది. భారత్‌లోని నేషనల్ జూ అథారిటీతోనూ టై అప్ అయ్యింది వంతారా. దేశవ్యాప్తంగా జూ లను ఏర్పాటు చేసేందుకు మంతనాలు చేస్తున్నది. ఇటీవలే ప్రధాని అధికారికంగా ఓపెన్ చేసిన ఇది, త్వరలో ప్రజలకు అందుబాటులోకి రానుంది.'ఆవులో మూడు కోట్ల దేవతలూ ఉంటారంటారు. నేను ప్రతి ప్రాణిలోనూ దేవుడిని చూస్తాను. వాటికి సేవ చేయడం నిజంగా అదృష్టంగా భావిస్తాను. ఎందుకంటే మనుషులకు సేవ చేసే వాళ్లు చాలామందే ఉంటారు. కానీ నోరులేని ఈ ప్రాణులకు సేవ చేసే వాళ్లు చాలా తక్కువ. అందుకే అలాంటి జంతువుల కోసం ఈ నా ముందడుగు ఉపయోగపడుతుందని ఆశిస్తున్నాను.' అంటూ ప్రేమ పూర్వక గొంతుకతో చెబుతాడు అనంత్. ఆపద నుంచి గట్టెక్కిన ఎన్నో మూగజీవాలకు ఈ నీడ నిజంగా దేవుడి తోడే కదూ!







అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# ట్రంప్‌ను నిలువరించేదెవరు?

పశ్చిమాసియాలో యుద్ధజ్వాలలు ఆరేలా లేవు. పరస్పర దాడులతో మరింత ఉద్రిక్తంగా మారుతోంది. దీంతో ప్రపంచ దేశాలు ఏమీ చేయలేని దుస్థితిలో ఉండిపోయాయి. అమెరికాను నిలువరించే పరిస్థితి ఏ దేశానికి లేకుండా పోయింది. సుంకాలు విధించినా చైనా, భారత్ లాంటి దేశాలు సైతం కిమ్మనకుండా మిన్నకుండాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇప్పుడు చమురు సంక్షోభం నేపథ్యంలోనూ అమెరికాను కట్టడిచేయగల శక్తి ఎవరికీ లేకుండా పోయింది. ట్రంప్ కూడా ఆయుధ బలంతో రెచ్చిపోతున్నాడు. ఇది ప్రపంచ వినాశనానికి కంకణం కట్టుకున్నట్ఉగా ఉంది. ఇంతటితోనే ఇది ఆగుతుందనుకోవడానికి లేదు. ఇక భూతలదాడులు జరిగితే నష్టం మరింత తీవ్రంగా ఉంటుంది. ఇరాన్‌లో భూతల దాడులకు అమెరికా సన్నద్ధమవుతుందంటూ వస్తున్న వార్తలు ఆందోళనలు రేకెత్తిస్తున్నాయి. ఈ దాడులను అడ్డుకొనేందుకు ఇరాన్ కూడా సన్నాహాలు మొదలుపెట్టినట్లు తెలుస్తోంది. అందులోభాగంగా 10 లక్షల మందికి పైగా సైన్యాన్ని సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. సైనికాధికారులను ఉటంకిస్తూ ఆ దేశ మీడియా ఈ విషయాన్ని ఇప్పటికే వెల్లడించింది. ఓ వైపు చర్చలు కొనసాగుతున్నాయంటూనే.. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పశ్చిమాసియాలో తన సైనిక ఉనికిని విస్తరిస్తున్నారు. గల్ఫ్ దేశాల్లో తీవ్ర సంక్షోభం నెలకొన్నా పట్టించు కోవడం లేదు. ఆర్థికంగా దెబ్బతింటున్న పట్టించుకోవడం లేదు. ఈ క్రమంలోనే బసిజ్ ఫోర్స్, ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ తో సహా అనేక విభాగాలు తక్షణమే కదనరంగంలోకి వచ్చేవిధంగా దళాలను బలోపేతం చేస్తున్నట్లు ఇరాన్ సైనిక వర్గాలు పేర్కొన్నాయి. ఇరాన్ నేలపై అమెరికా సైన్యం అడుగుపెడితే.. వారికి నరకం చూపించేందుకు తమ యోధులు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించాయి. స్వచ్ఛందంగా సైన్యంలో చేరతామని బసిజ్ ఫోర్స్, ఐఆర్‌జీసీలకు యువకుల నుంచి పెద్దఎత్తున అభ్యర్థన లు వస్తున్నట్లు వెల్లడించాయి. ఇదిలాఉండగా.. ఉద్రిక్తతలు తీవ్రమవుతున్న నేపథ్యంలో యుద్ధంలో పాల్గొనేందుకు అర్హత వయసును కూడా ఇరాన్ తగ్గించినట్లు తెలుస్తోంది. 12 ఏళ్ల పిల్లలను సైతం యుద్ధంలో పాల్గొనేందుకు అనుమతివ్వాలని నిర్ణయించినట్లు అధికార వర్గాలు తెలిపాయి. దీనికి 'ఫర్ ఇరాన్' అని పేరు పెట్టినట్లు వెల్లడించాయి. పెట్రోలింగ్, చెక్ పాయింట్ల దగ్గర వీరిని ఉంచనున్నారు. ఇదిలాఉండగా.. ఇరాన్‌తో యుద్ధం కొనసాగుతున్న నేపథ్యంలో ఇజ్రాయెల్ సైనిక కొరతను ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. అవసరమైన దానికంటే 12వేల మంది తగ్గినట్లు సైనికాధికారులు ప్రభుత్వానికి వెల్లడించినట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఈ కొరత కారణంగా ఐడీఎఫ్ కూలిపోయే ప్రమాదం ఉందని.. ఆ సంస్థ చీఫ్ ఆఫ్ స్టాఫ్, లెఫ్టినెంట్ జనరల్ ఐయాల్ జమీర్ ఆందోళన వ్యక్తంచేశారు. దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని పిలుపు నిచ్చారు. దీనికి సంబంధించి ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో సహా ఇతర ఉన్నతాధికారులకు కూడా ఆయన లేఖ రాశారు. ఇకపోతే హర్మూజ్ జలసంధి వద్ద ఇరాన్ సాగిస్తున్న దిగ్బంధనంతో నౌకాయానం ఇబ్బందులు ఎదుర్కొంటోంది. చాలా దేశాల్లో చమురు, గ్యాస్ సంక్షోభానికి ఇది కారణమైంది. ఇప్పుడు మరో జలసంధికి ముప్పు ముంచుకొచ్చింది. తమ ఖర్గ్ దీవిని స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నిస్తే బాబ్ అల్ మాండెబ్ జలసంధిని అడ్డుకుంటామని ఇరాన్ అమెరికాను హెచ్చరించడమే ఇందుకు కారణం. ఆ నౌకామార్గమూ మూసుకుపోతే ప్రపంచానికి మరిన్ని కష్టాలు తప్పవంటున్నారు. అరేబియా ద్వీపకల్పానికి పశ్చిమాన మరో జలమార్గమే బాబ్ అల్ మాండెబ్ జలసంధి. అరబిక్ భాషలో బాబ్ అల్ మాండెబ్ అంటే 'కన్నీటి ద్వారం' లేదా 'విషాద ద్వారం' అని అర్థం. అక్కడ ప్రతికూల పరిస్థితుల కారణంగా అనేక నౌకలు ప్రమాదానికి లోనయ్యాయి. అందువల్లే ఈ మార్గానికి ఆ పేరు వచ్చింది. 1869లో సూయజ్ కాలువను



తెరిచాక మాండెబ్ జలసంధికి ప్రాముఖ్యత పెరిగింది. ఇది మధ్యధరా సముద్రం, హిందుమహాసముద్రానికి మధ్య కీలక లంకెగా మారింది. మాండెబ్ జలసంధికి చాలా ప్రాముఖ్యత ఉంది. ఇది యెమన్, జిబౌటి మధ్య ఉంది. ఎర్ర సముద్రాన్ని అరేబియా సముద్రంతో అనుసంధానం చేస్తోంది. సూయెజ్ కాలువ దిశగా వెళ్లే నౌకలు, చమురు ట్యాంకర్లకు ఇది కీలక నడవాగా మారింది. ఎర్ర సముద్రానికి, గల్ఫ్ ఆఫ్ ఎడెన్‌కు మధ్య ద్వారంలా వ్యవహరిస్తోంది. దీని వెడల్పు 30 మీటర్లు మాత్రమే.ఆసియా, ఐరోపా, ఉత్తర అమెరికా, పశ్చిమాసియా మధ్య ప్రయాణించే నౌకల మధ్య మాండెబ్ జలసంధి ఒక గేట్‌వేలా పనిచేస్తోంది. నిత్యం ఈ మార్గంలో 45 లక్షల బ్యారెల్ల చమురు రవాణా అవుతోంది. అంతర్జాతీయ వాణిజ్యం లో 10–12 శాతం దీని గుండానే పయనిస్తోంది. ప్రధానమైన మార్కెట్ల మధ్య ద్రవీకృత సహజ వాయువు (ఎల్ఎన్‌జీ), తయారీ వస్తువులు, ఆహార పదార్థాలు ఈ మార్గంలోనే రవాణా అవుతున్నాయి. ఏటా రూ.93.95 లక్షల కోట్ల విలువైన సరకులు మాండెబ్ జలసంధి గుండా రవాణా అవుతున్నట్లు అంచనా. తన అజమాయిషీ లో పనిచేసే హూతీలను ఇప్పటికే మాండెబ్ మార్గంలో ఇరాన్ మోహరించింది. యెమెన్‌లోని ఈ ముఠా.. ఎర్ర సముద్ర తీరంలోని కొన్ని భాగాలను నియంత్రిస్తోంది. సముద్రంలోని లక్ష్యాలపై దాడి చేసే సామర్థ్యం ఈ ముఠాకు ఉంది. 2023 అక్టోబరు 7న గాజా యుద్ధం చెలరేగాక.. పాలస్తీనావాసులకు సంఘీభావంగా హూతీలు రంగంలోకి దిగారు. ఇరాన్, చైనాలు అందించిన డ్రోన్లు, నౌకా విధ్వంసక క్షిపణులు, విస్ఫోటక బోట్లతో వాణిజ్య నౌకలను లక్ష్యంగా చేసుకున్నాయి. దీంతో ప్రధాన నౌకాయాన కంపెనీలు వేరే మార్గంలో పయనించాల్సి వచ్చింది. 2 నెలల కాలంలో 134 నౌకలపై దాడి చేశారు. ఫలితంగా ఎర్ర సముద్ర వర్తక నడవాలో అంతర్జాతీయ వాణిజ్యం 60 శాతానికిపైగా తగ్గింది. ఇందులో చాలావరకూ పశ్చిమ దేశాలతో ముడిపడినవే. నాలుగు నౌకలు మునిగిపోయాయి. మాండెబ్ జలసంధిని ఇరాన్ దిగ్బంధిస్తే సరకు రవాణా నౌకలు ఆఫ్రికాలోని దక్షిణ భాగం నుంచి పయనించాల్సి వస్తుంది. దీనివల్ల ప్రయాణ సమయంతోపాటు ఖర్చులూ పెరుగుతాయి. ఇది అంతిమంగా చమురు ధరల పెరుగుదలకు, ఇంధన మార్కెట్‌లో మరింత అస్థిరతకు దారితీయవచ్చు. అయితే ఈ జలసంధి దిగ్బంధనానికి ప్రయత్నిస్తే అమెరికా గట్టిగా ప్రతిఘటించవచ్చు. మాండెబ్ జలసంధిలో జిబౌటి వైపున అగ్రరాజ్యానికి భారీ సైనిక స్థావరం ఉంది.

# నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ తొలి బడ్జెట్ రూ. 281.46 కోట్లు

## మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కౌన్సిల్ ఏకగ్రీవ ఆమోదం

## నగరాభివృద్ధికి పెద్దపీట.. స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యం

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం




నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి పథంలో దూసుకుపోయేలా మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ఆదివారం మున్సిపల్ కౌన్సిల్ హాల్ లో రూ. 281.46 కోట్ల అంచనా వ్యయంతో తొలి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్‌ను కార్పొరేటర్లందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. రాజకీయాలకు అతీతంగా నగరాన్ని సర్వతోముఖాభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మేయర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ తొలి బడ్జెట్





281.46 కోట్ల రూపాయలతో మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ప్రవేశపెట్టడంతో బడ్జెట్ సమావేశంలో కార్పొరేటర్లు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఆదివారం మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ హాల్ లో సమావేశం మేయర్ అధ్యక్షతన నిర్వహించారు.

### -బడ్జెట్ వివరాలు....

ఈ బడ్జెట్ లో పన్నుల రాబడి ద్వారా 30.24 కోట్లు, పన్నేతర రాబడి ద్వారా 27.37 కోట్లు, అసైన్డ్ ద్వారా 12 కోట్లు, గత సంవత్సరం మిగులు బడ్జెట్ 9.32 కోట్ల రూపాయలు కాగా ఉద్యోగుల జీతభత్యాలు 20 కోట్లు 26 లక్షలు,పారిశుధ్య నిర్వహణకు 5.75 కోట్లు, విద్యుత్ బిల్లులకు 7.2 కోట్లు, హరితహారం కార్యక్రమాలకు 6.97 కోట్లు కేటాయించారు. ఖర్చుల కింద 40 కోట్లు, పరిపాలన ఇతర నిర్వహణ ఖర్చులకు 9.85 కోట్లు కేటాయించారు. విలీన గ్రామాలు, శివారు ప్రాంతాలు, బలహీన వర్గాలు మైనార్టీలు నివసించే ప్రాంతాలు అదేవిధంగా మురికివాడల మౌలిక వసతుల కోసం 6.49 కోట్లు కేటాయించారు. పార్కులు, వైకుంఠధామాలు, మరుగుదొడ్లు ఇతర అభివృద్ధికి 2.35 కోట్లు కేటాయించారు. వివిధ డివిజన్లో అభివృద్ధి పనుల నిమిత్తం 18.45 కోట్లు తో పాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ఇతర పథకాల రూపంలో వచ్చే 203 కోట్ల రూపాయలతో అంచనా వ్యాయామంతో 281.46 కోట్లతో కార్పొరేషన్ బడ్జెట్ ను ఆమోదించారు.

### స్మార్ట్ సిటీగా నల్గొండ...



ఈ సందర్భంగా మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నల్గొండ నగరాన్ని స్మార్ట్ సిటీగా రూపొందించేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.ఇందుకు ఈ బడ్జెట్ కూడా దోహదపడుతుందని పేర్కొన్నారు. నల్గొండ పట్టణంలో రాజకీయాలకు అతీతంగా అన్ని డివిజన్లను సర్వతో ముఖాభివృద్ధి కోసం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. నల్గొండ నగరంలోని ఇందిరమ్మ విగ్రహం నుండి సవార్క నగర్ రామగిరి క్లాక్ టవర్ మీదుగా డీఈఓ కార్యాలయం వరకు 14.45 కోట్ల రూపాయలతో రోడ్డు విస్తరణ పనులకు ఆమోదం రావడం శుభ పరిణామం అని తెలిపారు.అంతేకాకుండా మున్సిపల్ కార్పొరేషన్ కు హడ్కో హౌసింగ్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఒప్పందం చేయడం జరిగిందని ఈ ఒప్పందం ద్వారా నిధులను సేకరించి పెద్ద ఎత్తున మౌలిక వసతుల కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని వివరించారు. 15వ డివిజన్ కార్పొరేటర్ దొడ్డి రమేష్ మాట్లాడుతూ చర్లపల్లి గ్రామంలో హిందూ స్మశాన వాటికలో సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సూచించారు. సబ్ స్టేషన్ పనులను వేగంగా పూర్తి చేయాలని కోరారు. సర్వీస్ రోడ్డు నిర్మాణం కోసం గుంతలు తీయడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వెంటనే దాన్ని పూర్తి చేయాలని తెలిపారు. 24 వ వార్డు కార్పొరేటర్ గోపగాని స్వాతి మాట్లాడుతూ మాస్టర్ ప్లాన్ లో జరిగిన కొన్ని అవకతవకలను పునర్వరచిన చేయాలని సూచించారు. 10వ డివిజన్ కార్పొరేటర్ పిల్లి కృష్ణంరాజు మాట్లాడుతూ డివిజన్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు అస్తవ్యస్తంగా నడుస్తున్నాయని కాంట్రాక్టర్ ఎక్కడ ఉన్నాడో తెలియడం లేదని వెంటనే పనులు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అమీర్ ఆలీ, కమిషనర్ బచ్చలకూరి శరత్ చంద్ర, కార్పొరేటర్లు పెరిక యాదయ్య, పేర్ల మల్లేశ్వరి, అశోక్, రత్నవరం తారకమ్మ శ్రీనివాస్, ఎండి. మహబూబ్ అలీ, ఎండి. ఇబ్రహీం, కుందూరు దీపిక ప్రవీణ్ రెడ్డి, ఇటికాల మంగమ్మ శ్రీనివాస్, రేగటి అండాలు లింగస్వామి, దాసరి సాయికుమార్, ఆలకుంట్ల ఝాన్సీ నాగ రత్నం రాజు, కేసాని వేణుగోపాల్ రెడ్డి, బొడ్డుపల్లి లక్ష్మి, యామ కవిత దయాకర్, పున్న జ్ఞానేశ్వరి గణేష్, బొజ్జ శంకర్ తదితరులు ఉన్నారు.

# గత పాలకుల విధ్వంసాన్ని తుడ్చిపెట్టి..

# "ప్రజా ప్రస్థానం వైపు అడుగులు".!

## అసెంబ్లీలో ధ్వజమెత్తిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

## కాంట్రాక్టర్ల కోసమే రీ డిజైనింగ్ పేరుతో వేల కోట్ల దోపిడీ

## ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయం

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు ఒక అద్భుత యజ్ఞం

## హెచ్ ఏ ఎం రోడ్ల టెండర్లలో భద్రతా ప్రమాణాలకు పెద్దపీట వేయాలి

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

గత పదేళ్ల పాలనలో రాష్ట్ర విద్యా, వైద్య రంగాలు కుదేలయ్యాయని, నీటిపారుదల ప్రాజెక్టుల పేరుతో తెలంగాణను అప్పుల పాలు చేశారని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అసెంబ్లీలో బడ్జెట్ పద్దులపై జరిగిన చర్చలో పాల్గొన్న ఆయన, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తీసుకుంటున్న విప్లవాత్మక నిర్ణయాలను కొనియాడుతూనే, క్షేత్రస్థాయి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు.రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కొరత వేధిస్తోందని రాజగోపాల్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఒకచోట విద్యార్థుల కంటే టీచర్లు ఎక్కువ ఉంటే, మరోచోట వందమందికి ఒక్కరే టీచర్ ఉన్న పరిస్థితి ఉంది. ప్రైవేట్ పాఠశాలల వైపు మొగ్గు చూపుతున్న పేదలను తిరిగి సర్కారు బడికి తెచ్చేలా మార్పులు రావాలని సూచించారు.మెస్ చార్జీలు 40 శాతం పెంచినప్పటికీ, ఆహార నాణ్యతను నిరంతరం పర్యవేక్షించే వ్యవస్థ ఉండాలన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పథకం రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయే గొప్ప కార్యక్రమమని ప్రశంసించారు.నీటిపారుదల రంగంలో గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను ఆయన ఎండగట్టారు. తుమ్మిడిహట్టి దగ్గర కట్టాల్సిన ప్రాణహిత, చేవేళ్ల



ప్రాజెక్టును కేవలం కాంట్రాక్టర్ల ప్రయోజనాల కోసమే మేడిగడ్డకు మార్చారని, ఫలితంగా నేడు ఆ బ్యారేజీలు కూలిపోయే స్థితికి వచ్చాయని విమర్శించారు.

### డిండి ఎత్తిపోతల...

శివన్నగూడెం రిజర్వాయర్ పేరుతో రైతుల నుంచి బలవంతంగా భూములు లాక్కున్నారు కానీ, పదేళ్లయినా నీటిని ఎక్కడి నుండి తేవాలనే స్పష్టత ఇవ్వలేదు అని ఎద్దేవా చేశారు. ప్రస్తుతం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నాయకత్వంలో ఏదుల రిజర్వాయర్ నుండి 16 కి.మీ టన్నెల్ ద్వారా నీటిని తరలించి 4 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే పనులు వేగవంతం కావడం శుభపరిణామన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రారంభమై 90శాతం పూర్తయిన ఈ ప్రాజెక్టును గత ప్రభుత్వం పట్టించుకోలేదని, ఇప్పుడు ప్రజా ప్రభుత్వం నీటిని నింపిందని గుర్తుచేశారు. మిగిలిన కాలువ పనులను కూడా వెంటనే పూర్తి చేయాలని కోరారు.

### నియోజకవర్గాల అభివృద్ధిలో వివక్షత వద్దు....

రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న హెచ్ ఏ ఎం రోడ్ల నిర్మాణంలో నాణ్యత పాటించాలని రాజగోపాల్ రెడ్డి కోరారు. జిల్లాల నుండి మండలాలకు వెళ్లే రోడ్లలో ప్రమాదకరమైన మలుపులు ఉన్నాయని, వాటిని తొలగించేందుకు భూసేకరణ చేసి రోడ్లను నిటారుగా మార్చాలని సూచించారు. ఈ పనుల పర్యవేక్షణకు స్వతంత్ర ఇంజనీర్లను నియమించడం ద్వారా ప్రజాధనం వృధా కాకుండా చూడవచ్చని ప్రభుత్వానికి హితవు పలికారు. నియోజకవర్గాల అభివృద్ధిలో వివక్ష వద్దు. అభివృద్ధి నిధుల కేటాయింపులో అందరినీ సమానంగా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నిధులన్నీ కేవలం మంత్రుల నియోజకవర్గాలకే వెళ్తున్నాయనే టాక్ బయట ఉందని, ప్రతి ఎమ్మెల్యే నియోజకవర్గానికి ప్రాధాన్యతనిచ్చి అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని కోరారు. సంక్షోభంలో ఉన్న రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుతూనే, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని రాజగోపాల్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## ఆట

# కెప్టెన్‌గా చరిత్ర సృష్టించనున్న ఇషాన్ కిషన్

వికెట్ కీపర్, బ్యాటర్ ఇషాన్ కిషన్ సారథ్యంలో సన్‌రైజర్స్ బరిలోకి దిగనుంది. ఐపీఎల్ చరిత్రలో ఇషాన్ కిషన్‌కు కెప్టెన్‌గా ఇదే తొలి మ్యాచ్ కానుంది. ఈ నేపథ్యంలో అతడు ఓ అరుదైన రికార్డును అందుకోనున్నాడు.ఫస్ట్ మ్యాచ్‌లో ఆర్సీబీ వర్సెస్ ఎస్ఆర్‌హెచ్ టీమ్స్ తలపడనున్నాయి. అయితే సన్ రైజర్స్ రెగ్యులర్ కెప్టెన్ పాట్ కమిన్స్ గాయపడడంతో.. విధ్వంసరకర బ్యాటర్ ఇషాన్ కిషాన్ కెప్టెన్సీలో ఎస్ఆర్‌హెచ్ ఆడనుంది. ఇషాన్‌కి ఐపీఎల్ హిస్టరీలోనే ఫస్ట్ మ్యాచ్ ఇది. ఈ క్రమంలో ఈ స్టార్ బ్యాటర్ ఓ అరుదైన రికార్డును సృష్టించనున్నాడు. ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు నాయకత్వం వహించిన అతి పిన్న వయస్కుడైన భారత కెప్టెన్‌గా ఇషాన్ కిషన్ చరిత్ర సృష్టించనున్నాడు. ప్రస్తుతం ఇషాన్ వయసు 27 ఏళ్ల 253 రోజులు. ఇక ఓవరాల్‌గా సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు అతి పిన్నవయసులో కెప్టెన్సీ వహించిన రికార్డు కివీస్ ఆటగాడు కేన్ విలియమ్సన్ పేరిట ఉంది. అతడు 27 ఏళ్ల 244 రోజుల వయసులో అంటే 2018లో ఎస్ఆర్‌హెచ్‌కు నాయకత్వం వహించాడు. ఇప్పటి వరకు శిఖర్ ధావన్, మనీష్ పాండే, భువనేశ్వర్ కుమార్ లు మాత్రమే సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు నాయకత్వం వహించిన భారత ఆటగాళ్లు. షాన్ కిషన్‌ను తాత్కాలిక కెప్టెన్‌గా నియమించాలన్న జట్టు మేనేజ్‌మెంట్ నిర్ణయం పై ఎస్ఆర్‌హెచ్ హెడ్ కోచ్ డానియల్ వెటోరి సంతోషాన్ని వ్యక్తం చేశాడు. అతడు ఆత్మవిశ్వాసం గల ఆటగాడని, నాయకుడిగా తనను తాను నిరూపించుకున్నాడని చెప్పుకొచ్చాడు.ఇషాన్ కిషన్ అండర్-19 జట్టుకు, దేశవాళీలో సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో తన రాష్ట్ర జట్టుకు నాయకత్వం వహించాడు. సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నీలో నాయకుడిగా తన జట్టుకు టైటిల్ అందించాడు.

### ధోని అభిమానులకు బ్యాడ్ న్యూస్..

# ఐపీఎల్ 2026 నుంచి అవుట్!


మహేంద్ర సింగ్ ధోని అభిమానులకు పిడుగు లాంటి వార్త. ఐపీఎల్ 2026 మరికొన్ని గంటల్లో ఆరంభం కానున్న తరుణంలో సీఎస్కే నుంచి షాకింగ్ న్యూస్ బయటకు వచ్చింది. ధోని పిక్క గాయం బారిన పడ్డట్లు పేర్కొంది. దాంతో అతడు ఐపీఎల్ 2026 తొలి రెండు వారాలకు ధోని దూరం అయినట్లు పేర్కొంది. ఈ మేరకు ఎక్స్ వేదిక ద్వారా స్పష్టం చేసింది. ఈ రెండు వారాల పాటు అతడు పునరావాసంలో ఉండనున్నట్లుగా పేర్కొంది. ఇది ధోని అభిమానులకు బిగ్ షాక్ లాంటిదే. అతడు ఆడితే చూడాలనుకునే వారికి ధోని గాయం పెద్ద షాక్‌కు గురి చేసింది. గత కొన్ని రోజులుగా సీఎస్కే ఏర్పాటు చేసిన ప్రాక్టీస్ సెషన్స్‌లో ధోని చురుకుగా పాల్గొన్నాడు. భారీ షాట్స్ ఆడుతూ కనిపించాడు. అయితే తాజాగా ధోని గాయం బారిన పడటంతో రెండు వారాల పాటు ఐపీఎల్‌కు దూరం కావడం విచారకరం. ధోని గత కొన్నేళ్లుగా మోకాళ్ల నొప్పులతో బాధపడుతున్నాడు. గత రెండు సీజన్లలో మోకాలి నొప్పితో తీవ్రంగా ఇబ్బంది పడ్డాడు. 2024 సీజన్‌లో అయితే గాయంతోనే ఐపీఎల్ ఆడాడు. అనంతరం మోకాలికి శస్త్ర చికిత్స చేయించుకున్నాడు. 2025లో ఎటువంటి గాయం లేకపోవడంతో 2024 కంటే కూడా ఫిట్‌గా కనిపించాడు. అయితే ఇప్పుడు పిక్క గాయం బారిన పడటంతో అతడి అభిమానులు ఆందోళనకు గురవుతున్నారు. ప్రస్తుతం ధోని వయసు 44 ఏళ్లు. ఈ ఏజ్‌లో క్రికెట్ లాంటి గేమ్స్ ఆడటం శరీరాన్ని త్వరగా అలసిపోయేలా చేస్తుంది. ప్రస్తుతానికి ధోని కేవలం రెండు వారాల ఆటకు మాత్రమే దూరమైనట్లుగా సీఎస్కే తన ట్వీట్‌లో పేర్కొంది. అయితే వయసును పరిగణలోకి తీసుకుంటే అది కష్టమనే చెప్పాలి. సీఎస్కే తన తొలి మ్యాచ్‌ను ఏప్రిల్ 3న ఆడనుంది. రెండు వారాల్లో అతడు కోలుకుంటే ఏప్రిల్ 11 లేదా 14న జరిగే మ్యాచ్‌తో అతడు రీ ఎంట్రీ ఇచ్చే అవకాశం ఉంది. సీఎస్కే మేనేజ్‌మెంట్ ఇచ్చిన సమాచారాన్ని బట్టి అతడు తన టీమ్ ఆడే తొలి 3 మ్యాచ్‌లకు దూరమయ్యే అవకాశం ఉంది.టీమిండియా తరపున మోస్ట్ సక్సెస్‌ఫుల్ కెప్టెన్‌గా నిలిచాడు. ఐపీఎల్ చరిత్రలో ఐదు టైటిల్స్ నెగ్గాడు. ప్రస్తుతం 44 ఏళ్లు. ధోనికి క్రికెట్‌లో సాధించాల్సింది ఏముంది? ఏం లేదు.. హాయిగా రిటైర్మెంట్ ఇవ్వకుండా తన ఆరోగ్యాన్ని పాడుచేసుకోడం ఎందుకు? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. 2024లో మోకాలి గాయం కారణంగా ధోని చాలా ఇబ్బంది పడ్డాడు. 2022 నుంచి కూడా ధోనికి ఇదే చివరి సీజన్ అంటూ ఐపీఎల్ ఆరంభం అయ్యే ప్రతిసారి ప్రచారం జరుగుతూనే ఉంది. అయితే ధోని మాత్రం ఐపీఎల్‌కు రిటైర్ అవ్వలేదు. ధోని రిటైర్ అయితే అది సీఎస్కేకు పెద్ద దెబ్బే. అందుకే ధోని తర్వాత సీఎస్కేకు ఎవరనే ప్రశ్నకు సంజూ సామ్సన్ రూపంలో సమాధానం దొరికింది. చూస్తుంటే ధోనికి ప్లేయర్‌గా ఇదే చివరి సీజన్ అయ్యేలా ఉంది.





అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సినిమా
CINEMA



# పెద్ది టీజర్ విడుదల చేసిన చిత్రబృందం

రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'పెద్ది'. రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా గ్లింప్స్‌ను విడుదల చేశారు. 'పెద్ది అంటే బంతితో బ్యాటుకు ఎదురెళ్లే ఆట కాదురా.. పాణంతో సావుకు ఎదురెళ్లే ఆట' అనే డైలాగు.. 'ఆటే నా పొగరు' అని హీరో చెప్పడం ఆకట్టుకుంటోంది . చరణ్‌కు జోడీగా జాన్వీ కపూర్ నటిస్తోన్న ఈ చిత్రం ఏప్రిల్ 30న ప్రేక్షకుల ముందుకు రానుంది. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా అభిమానులకు 'పెద్ది' టీమ్ స్పెషల్ ట్రీట్ అందించింది. దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న ఈ భారీ రూరల్ స్పోర్ట్స్ డ్రామా నుంచి మార్చి 27న సరికొత్త టీజర్ విడుదలై సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇప్పటికే విడుదలైన మొదటి టీజర్‌లో చరణ్ క్రికెట్ ప్లేయర్‌గా కనిపించి ఆకట్టుకోగా, తాజా టీజర్‌లో మాత్రం పూర్తిగా భిన్నమైన మాస్ అవతార్‌లో దర్శనమిచ్చాడు. కుస్తీ పోటీలలో పాల్గొనే శక్తివంతమైన యోధుడిగా ఆయన కనిపించిన తీరు అభిమానులను ఉర్రూతలూగిస్తోంది. భారీ దేహదారుఢ్యం, కఠినమైన చూపులు, రఫ్ లుక్ అన్నీ చరణ్ పాత్రను మరింత పవర్‌ఫుల్‌గా చూపిస్తున్నాయి. ఈ టీజర్ ద్వారా సినిమా నేపథ్యం, కథా గురించి కొంత క్లారిటీ వచ్చింది. ఉత్తరాంధ్ర గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ కథలో స్థానిక క్రీడలు, ముఖ్యంగా కుస్తీ పోటీలు కీలక పాత్ర పోషించనున్నట్లు తెలుస్తోంది. చరణ్ ఫిజిక్, బాడీ ట్రాన్స్‌ఫర్మేషన్ ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. గ్రామీణ నేపథ్యంతో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్‌లో ఆమె పాత్ర కూడా ఆసక్తికరంగా ఉండబోతుందని సమాచారం. ట్రేడ్ వర్గాల అంచనాల ప్రకారం, 'పెద్ది' సినిమా భారీ స్థాయిలో రూపొందుతోంది.

# ఇప్పట్లో పెళ్లి ఆలోచన లేదు

### నిర్మొహమాటంగా చెప్పి సాయిపల్లవి

దక్షిణాది సినీ పరిశ్రమలో సహజ నటనతో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న స్టార్ హీరోయిన్ సాయి పల్లవి మరోసారి వార్తల్లో నిలిచారు. డ్యాన్స్ షోల నుంచి సినీ ప్రపంచంలోకి అడుగుపెట్టి, తన టాలెంట్‌తో టాప్ హీరోయిన్‌గా ఎదిగిన ఆమె ప్రయాణం నిజంగా స్ఫూర్తిదాయకం. చిన్నప్పటి నుంచే నాట్యం, నటనపై ఆసక్తి ఉన్నప్పటికీ చదువును ప్రాధాన్యంగా తీసుకుని మెడికల్ డిగ్రీ పూర్తి చేసిన సాయి పల్లవి, ప్రేమమ్ సినిమాలో 'మలర్ టీచర్' పాత్రతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆ తర్వాత ఫిదా సినిమాతో తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరై, తన సహజ నటన, తెలంగాణ యాసతో కుర్రకారును మెస్మరైజ్ చేసింది. దీంతో ఆమెకు 'లేడీ పవర్ స్టార్' అనే ట్యాగ్ కూడా వచ్చింది. ప్రస్తుతం ఆమె కెరీర్ పీక్‌లో ఉంది. బాలీవుడ్‌లో జునైద్ ఖాన్ తో కలిసి ఓ సినిమాతో ఎంట్రీ ఇస్తుండగా, ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ రామాయణం లో సీత పాత్ర పోషించడం మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. అలాగే తమిళంలో ధనుష్ సరసన కూడా ఓ భారీ చిత్రంలో నటిస్తూ బిజీగా ఉంది. ఇదిలా ఉంటే, ఇటీవల ఆమె పెళ్లిపై వస్తున్న రూమర్లకు తానే స్వయంగా ఫుల్‌స్టాప్ పెట్టింది. ఒక కార్యక్రమంలో మీడియా అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ సాయి పల్లవి స్పష్టంగా తన అభిప్రాయం వెల్లడించింది. 'ప్రస్తుతం నా పూర్తి దృష్టి కెరీర్‌పైనే ఉంది. పెళ్లి గురించి ఇప్పట్లో ఎలాంటి ఆలోచన లేదు. నేను ప్రస్తుతం సింగిల్‌గానే ఉన్నాను అని చెప్పి అందరికీ క్లారిటీ ఇచ్చింది. ఆమె పెళ్లి విషయంపై సోషల్ మీడియాలో విభిన్న స్పందనలు వ్యక్తమవుతున్నాయి. కొందరు ఫ్యాన్స్ ఆమె నిర్ణయాన్ని సమర్థిస్తుంటే, మరికొందరు మాత్రం ఆమె పెళ్లి వార్త కోసం ఎదురుచూస్తున్నారు.



# భక్తి, భావోద్వేగాల మేళవింపుగా ఇరుముడి

భక్తి, బంధాలు, భావోద్వేగాలతోపాటు... రవితేజ శైలి మాస్ అంశాల మేళవింపుతోనూ రూపొందుతున్న చిత్రమే 'ఇరుముడి'. శివ నిర్వాణ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రియ భవానీ శంకర్ కథానాయిక. బేబి నక్షత్ర, సాయికుమార్ ముఖ్య పాత్రల్ని పోషిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే యాభై శాతం చిత్రీకరణని పూర్తి చేసుకుందీ చిత్రం. ప్రస్తుతం హైదరాబాద్‌లో యాక్షన్ సన్నివేశాల్ని తెరకెక్కిస్తున్నారు. స్టంట్ కొరియోగ్రాఫర్లు అనల్ అరసు, రియల్ సతీశ్ నేతృత్వంలో విభిన్నమైన పోరాట ఘట్టాల్ని తెరకెక్కిస్తున్నారు. శ్రీరామనవమిని పురస్కరించుకుని చిత్రబృందం ఓ ప్రత్యేకమైన పోస్టర్‌ని విడుదల చేసింది. తండ్రీకూతుళ్లుగా నటిస్తున్న రవితేజ, బేబి నక్షత్ర ఆ పోస్టర్‌లో కనిపిస్తున్నారు. అద్భుతమైన కథ, కాన్సెప్ట్‌తో కూడిన చిత్రమిది. అయ్యప్ప మాల నేపథ్యం, అందమైన కుటుంబం, భావోద్వేగాలతోపాటు యాక్షన్ కూడా ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. తండ్రీ కూతుళ్ల బంధం ఈ సినిమాకి కీలకం. రవితేజ ఇప్పటివరకూ పోషించిన ప్రాతలతో పోలిస్తే ఇందులో మరింత ప్రత్యేకమైన పాత్రలో కనిపిస్తార'ని సినీ వర్గాలు చెప్పాయి. అజయ్ ఘోష్, రమేశ్ ఇందిర, శ్వాసిక, మీసాల లక్ష్మణ్, రాజ్‌కుమార్ సరిరెడ్డి, రమణ భార్గవ్, కిశోర్ కంచరపాలెం, కార్తీక్ అడుసుమిల్లి, మహేశ్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: జి.వి.ప్రకాశ్‌కుమార్, ఛాయాగ్రహణం: విష్ణు శర్మ, ప్రొడక్షన్ డిజైన్: సాహి సురేశ్, కూర్పు: ప్రవీణ్ పూడి.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# దేవరకొండ మున్సిపాలిటీ రూ. 55.25 కోట్ల బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోదం

- ఆదాయం రూ. 51.90 కోట్లు.. అంచనా వ్యయం రూ. 55.25 కోట్లు
- ఏకగ్రీవంగా తీర్మానించిన మున్సిపల్ కౌన్సిల్: చైర్‌పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు

అక్షరకలం దేవరకొండ

దేవరకొండ మున్సిపాలిటీ 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక బడ్జెట్‌ను మున్సిపల్ కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఆదివారం మున్సిపల్




కార్యాలయంలో చైర్‌పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సమావేశంలో ఈ బడ్జెట్ ప్రతిపాదనలను ప్రవేశపెట్టారు. వైస్ చైర్మన్, కౌన్సిల్ సభ్యుల సమక్షంలో సుదీర్ఘ చర్చ అనంతరం బడ్జెట్‌కు ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ, రాబోయే ఆర్థిక సంవత్సరానికి గాను ప్రభుత్వ గ్రాంట్లు మరియు మున్సిపల్ సొంత ఆదాయం కలుపుకొని మొత్తం రూ. 51,90,79,000 ఆదాయం వస్తుందని అంచనా వేసినట్లు తెలిపారు. కాగా, పట్టణ అభివృద్ధి, పారిశుధ్యం, మౌలిక సదుపాయాల కల్పన కోసం రూ. 55,25,39,000 వ్యయం అవుతుందని బడ్జెట్‌లో పొందుపరిచినట్లు వివరించారు. పట్టణాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ బడ్జెట్‌ను రూపొందించామని, ప్రజా అవసరాలకు అనుగుణంగా నిధుల కేటాయింపులు జరిగాయని ఆమె పేర్కొన్నారు. పట్టణ సుందరీకరణ, తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. బడ్జెట్ ఆమోదానికి సహకరించిన వైస్ చైర్మన్ మరియు కౌన్సిలర్లకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ వేడుకలు




అక్షరకలం మిర్యాలగూడ

మిర్యాలగూడ మండలం తోపుచర్ల గ్రామంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల అధ్యక్షులు షేక్ రసూల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర నాయకులు జడ రాములు యాదవ్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎండి జానీమియా విచ్చేసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నందమూరి తారకరామారావు స్థాపించిన టీడీపీ, తెలుగు రాజకీయాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చిందని కొనియాడారు. పటేల్ పట్వారీ వ్యవస్థ రద్దు, రూ. 2లకే కిలో బియ్యం, మహిళలకు ఆస్తి హక్కు వంటి పథకాలు సామాన్యుల జీవితాల్లో వెలుగులు నింపాయని గుర్తుచేశారు. యువత రాజకీయాల్లోకి వచ్చి ఎన్టీఆర్ ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మామిడి నాగయ్య, బంటు అంజయ్య, పిట్టల అనిల్, వేముల కాశయ్య, వల్లపుదాస్ వెంకన్న, వెంకట్రెడ్డి, షేక్ రహీం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం

దేవరకొండలో పార్టీ జెండా ఆవిష్కరించిన వస్కుల కృష్ణయ్య

అక్షరకలం దేవరకొండ

తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక తెలుగుదేశం పార్టీ అని, సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో అన్న ఎన్టీఆర్ స్థాపించిన ఈ పార్టీ పేదల పక్షపాతి అని టీడీపీ దేవరకొండ నియోజకవర్గ ఇంచార్జ్ వస్కుల కృష్ణయ్య అన్నారు. ఆదివారం దేవరకొండ పట్టణంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా వస్కుల కృష్ణయ్య పార్టీ జెండాను ఆవిష్కరించి, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, 1982 మార్చి 29న స్థాపించబడిన తెలుగుదేశం పార్టీ కేవలం 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చి ప్రభంజనం సృష్టించిందని గుర్తు చేశారు. పటేల్ పట్వారి వ్యవస్థ రద్దు, రెండు రూపాయలకే కిలో



బియ్యం, జనతా వస్త్రాలు, రైతులకు అతి తక్కువ ధరకు విద్యుత్ అందించిన ఘనత ఎన్టీఆర్ గారికే దక్కుతుందన్నారు. ప్రతి పేదవానికి కూడు, గూడు, గుడ్డ అందినప్పుడే నిజమైన స్వాతంత్రం అని నమ్మిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. పాలనను ప్రజల చెంతకు చేర్చేందుకు తాలూకాలను రద్దు చేసి మండల వ్యవస్థను తీసుకువచ్చారని, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన ఘనత కూడా టీడీపీదేనని పేర్కొన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ముందుకు తీసుకువెళ్తున్నారని, తెలుగు వారు ప్రపంచంలో ఎక్కడున్నా ముందు వరుసలో ఉండాలని ఆకాంక్షించే నాయకుడు చంద్రబాబు అని కొనియాడారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అమరేందర్ రెడ్డి, చందంపేట మండల అధ్యక్షుడు బ్రహ్మచారి, దేవరకొండ మండల అధ్యక్షుడు గార్లపాటి శ్రీను, గుడిపల్లి మండల అధ్యక్షుడు ఏలేటి నరసింహ, నేరేడుగొమ్ము మండల అధ్యక్షుడు బోడ దనయ్య, గార్లపాటి కృష్ణ, చింతపల్లి మాజీ సర్పంచి కొమ్ము యాదయ్య, జర్పుల జగన్, సత్యం, రామాచారి, శ్రీను యాదవ్, టి ఎన్ ఎస్ ఎఫ్ నల్గొండ పార్లమెంట్ అధ్యక్షుడు వస్కుల రాజేష్ పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి గౌడ సంఘం విరాళం

అక్షర కలం : చిట్యాల

నల్గొండ జిల్లా ?చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆలయ నిర్మాణానికి చిట్యాల గౌడ సంక్షేమ సంఘం ఆదివారం విరాళం అందజేశారు. తమ కులదైవమైన అమ్మవారి ఆలయం అత్యంత వైభవంగా రూపుదిద్దుకోవాలనే సంకల్పంతో సంఘం తరపున విరాళాన్ని అందజేశారు. వీఆలయ నిర్మాణ ఖర్చుల నిమిత్తం ఇప్పటికే గౌడ కులస్థులు పలువురు వ్యక్తిగత స్థాయిలో తమ విరాళాలను ప్రకటించారు. దీనికి తోడు, సామాజిక బాధ్యతగా గౌడ సంక్షేమ సంఘం కూడా తన వంతు సహకారాన్ని అందిస్తూ ఆలయ నిర్వాహకులకు విరాళాన్ని సమర్పించింది. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు మారగోని రమేష్ గౌడ్, పెద్దలు పుల్లెంల కోటయ్య గౌడ్, ఉపాధ్యక్షులు పంతంగి వెంకన్న గౌడ్, ఉయ్యాల మల్లేష్ గౌడ్, మేకల సురేష్ గౌడ్, కార్యవర్గ సభ్యులు బొడ్డు శంకర్ గౌడ్, గీత కార్మికులు కాసుల రాములు గౌడ్, నాతి రమేష్ గౌడ్, పంతంగి శ్రీను గౌడ్ తదితరులు పాల్గొన్నారు



# కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారంటీల పేరుతో ప్రజలను నిట్టనిలువునా ముంచింది

- బడ్జెట్‌లో నిధుల ఊసే లేదు.. ప్రజల్లో పెరుగుతున్న ఆగ్రహం
- అభివృద్ధిలో ఉన్న తెలంగాణను రేవంత్ సర్కార్ సంక్షోభంలోకి నెట్టింది
- దేవరకొండలో భారీగా బీఆర్ఎస్‌లోకి చేరికలు: మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

అక్షరకలం దేవరకొండ

ఆరు గ్యారంటీల పేరుతో అడ్డగోలు హామీలిచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం, గత 28 నెలలుగా ప్రజలను నట్టేట ముంచిందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ తీవ్రస్థాయిలో విమర్శించారు. ఆదివారం దేవరకొండ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో వివిధ వార్డులకు చెందిన సుమారు 20 మంది కార్యకర్తలు రవీంద్ర కుమార్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ సారథ్యంలో పదేళ్ల పాటు అభివృద్ధి పథంలో దూసుకుపోయిన తెలంగాణ, నేడు రేవంత్ రెడ్డి అసమర్థ పాలన వల్ల సంక్షోభంలో



కూరుకుపోయిందని ధ్వజమెత్తారు. 100 రోజుల్లో హామీలన్నీ అమలు చేస్తామని గ్యారంటీ కార్డులు పంచిన హస్తం నేతలు, అధికారంలోకి వచ్చాక వాటిని అటకెక్కించారని మండిపడ్డారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆరు గ్యారంటీలకు పైసా కేటాయింపులు లేకపోవడం శోచనీయమన్నారు. ముఖ్యంగా:ప్రతి మహిళకు రూ. 2,500 ఇస్తామని చెప్పి ఇప్పటికీ అమలు చేయలేదు. వృద్ధులకు, బీడీ కార్మికులకు రూ. 4,000, దివ్యాంగులకు రూ. 6,000 ఇస్తామన్న హామీ బడ్జెట్‌లో కనుమరుగైంది. రైతులకు రూ. 15,000, రుణమాఫీ ఊసే లేకపోవడంతో రైతులు అయోమయంలో ఉన్నారు. నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్, విద్యార్థులకు స్కూటర్ల హామీలను ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది. ఆడబిడ్డల పెళ్లిళ్లకు తులం బంగారం ఇస్తామన్న మాటను బడ్జెట్‌లో ఎక్కడా పొందుపరచలేదు. బలహీన వర్గాలకు లక్ష కోట్ల బడ్జెట్ ఇస్తామని చెప్పి, మూడు బడ్జెట్లు కలిపినా 20 వేల కోట్లు కూడా దాటలేదని రవీంద్ర కుమార్ ఎద్దేవా చేశారు. సంక్రాంతికి రావాల్సిన నిధులు ఉగాది దాటినా రాకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి పరాకాష్ట అని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ కార్యకర్తలకు తాను ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీలో చేరిన వారిలో సంధ్య, అనిత, అనిల్, రమేష్, రాజు, శివ, వినయ్ తదితరులు ఉండగా.. కౌన్సిలర్లు విరమోని అంజి గౌడ్, పొట్ట మధు, కేతావత్ రుప్లా నాయక్, పొట్ట మురళి, పులిజాల జానీ, బొడ్డుపల్లి కృష్ణ, జమీర్ బాబా, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి మున్సిపల్ పరిధిలోని శునకాల పట్టివేత, తరలింపు



యాదాద్రి భువనగిరి అక్షర కలం

భువనగిరి పట్టణంలో శునకాల బెడద ఎక్కువ కావడంతో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు, భువనగిరి మున్సిపల్ అధికారులు ఆదివారం మున్సిపల్ పరిధిలోని శునకాలను పట్టి, ఇతర ప్రాంతాలకు తరలించారు ఈ సందర్భంగా చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు కుక్కలను పట్టుకునే కార్యక్రమాన్ని ప్రారంభించారని, కుక్కలు అధికంగా ఉన్న ప్రాంతంలోని వారు మున్సిపల్ అధికారులకు సమాచారం ఇవ్వాలని ఆమె కోరారు. అన్ని వార్డులలో వీధి కుక్కలు లేకుండా తగిన చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.

## యాదాద్రి భువనగిరి జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

టి జే ఏ జిల్లా అధ్యక్షులు శానూర్ బాబా

యాదాద్రి భువనగిరి అక్షర కలం



యాదాద్రి భువనగిరి జిల్లాలోని జర్నలిస్టుల దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం భువనగిరి పట్టణంలో గల వివేరా హోటల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. కార్పొరేట్ హాస్పిటల్లో హెల్త్ కార్డులు చెల్లుబాటు అయ్యేవిధంగా చర్యలు తీసుకొని జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన జర్నలిస్టుల కుటుంబాలకు 20 లక్షలతో ఎక్స్గ్రేషియా మరియు కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని అన్నారు . జర్నలిస్టులపై దాడులు జరగకుండా జర్నలిస్టుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలని, అక్రిడేషన్లు కార్డులు త్వరగా ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బడ్జెట్లో జర్నలిస్టుల సంక్షేమం ఊసే లేకపోవడం, దారుణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీజేఏ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకన్న, గౌరవ అధ్యక్షులు మత్యాస్, కార్యదర్శి శ్రీను పాల్గొన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో ఘనంగా ఉప్పలమ్మ అమ్మవారి వేడుకలు



పైలాన్ కాలనీ ఆలయంలో ప్రత్యేక పూజలు

భక్తిశ్రద్ధలతో పాల్గొన్న విలేకరుల బృందం

అక్షర కలం నాగార్జునసాగర్ / నందికొండ...

నాగార్జునసాగర్ పట్టణంలో స్థానిక పోలీసు యంత్రాంగం ప్రత్యేకంగా నిర్వహించిన ఉప్పలమ్మ అమ్మవారి వారోత్సవాలు ఆదివారం అత్యంత భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరితంగా జరిగాయి. పైలాన్ కాలనీ పాత పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆలయం వద్ద నిర్వహించిన ఈ వేడుకలకు విశేష స్పందన లభించింది. నాగార్జునసాగర్ సర్కిల్ సీఐ శ్రీను నాయక్, ఎస్ఐ ముత్తయ్య అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, శాంతిభద్రతలు సజావుగా సాగాలని కోరుకుంటూ పూజలు నిర్వహించినట్లు వారు తెలిపారు స్థానిక సీఐ, ఎస్ఐల ఆహ్వానం మేరకు పట్టణ విలేకరుల బృందం ఆలయాన్ని సందర్శించి అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. విలేకరులు ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసుల ఆత్మీయఆతిథ్యానికి విలేకరుల బృందం కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ కార్యక్రమం ఏఎస్ఐ గురునాథం, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



అక్షర కలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**తెలుగు ప్రజల ఉన్నంతకాలం తెలుగుదేశం పార్టీ ప్రజల గుండెల్లో ఉంటుంది**

**తెలుగుదేశం పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం**

అక్షరకలం కోదాడ





తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం కోదాడ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. భారీగా తరలివచ్చిన టిడిపి నాయకులు, కార్యకర్తలు నాగు బండి రామ్మూర్తి నగర్ నుంచి తరలి వెళ్లి ఖమ్మం క్రాస్ రోడ్ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కోదాడ పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేసుకొని పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ నియోజకవర్గ ఇన్చార్జి ఓరుగంటి ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వరరావు మాట్లాడుతూ తెలుగు ప్రజలకు జరుగుతున్న అన్యాయంతోనే నాడు అన్న ఎన్టీఆర్ పార్టీని స్థాపించి అతి తక్కువ సమయంలోనే అధికారంలోకి తీసుకువచ్చి పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. రాజ్యాధికారంలో బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేసి తెలుగు రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ తిరుగులేని రాజకీయ శక్తిగా మారిందన్నారు. టిడిపి తోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. తెలంగాణలో రానున్న రోజుల్లో పార్టీకి పూర్వ వైభవం రావడం ఖాయమన్నారు. భారీగా తరలివచ్చిన కార్యకర్తలతో పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొన్నది. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర కార్యదర్శి బయ్యా నారాయణ, కొల్లు నరసయ్య, మాజీ పట్టణ అధ్యక్షులు గుళ్ళపల్లి సురేష్, జనపనేని కృష్ణ రావు , గురవయ్య, కట్టా సతీష్, కొల్లు సత్యనారాయణ, కోడె వాసు, చాపల శ్రీను, నాగేశ్వరరావు, కోటిరెడ్డి, శోభన్, సర్పంచులు చల్లా గురవయ్య, ఉమా పిచ్చయ్య, వేమూరి సతీష్, ఏటుకూరి సురేష్, నరేష్ రెడ్డి, రేవంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజీమార్గం రాజమార్గం

**జాతీయ లోక్ అదాలత్‌లో 11,193 కేసుల పరిష్కారం**

అక్షర కలం సిద్దిపేట మార్చి 29:



సిద్ధిపేట పోలీసు శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో పెండింగ్ కేసుల పరిష్కారంలో విశేష ఫలితాలు సాధించబడినట్లు పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్,ఐపిఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా వివిధ కోర్టుల పరిధిలో ఉన్న మొత్తం 11,193 కేసులు పరిష్కరించబడినట్లు పేర్కొన్నారు. వాటిలో:
ఐపీసీ కేసులు -- 733
డీడీ కేసులు -- 7995
ఈపెట్టీ కేసులు -- 2465
ఈ కేసుల పరిష్కారంతో బాధితులకు తక్షణ న్యాయం అందించడంతో పాటు, కోర్టులపై ఉన్న భారం కూడా తగ్గినట్లు సిపి వెల్లడించారు. జాతీయ లోక్ అదాలత్ ద్వారా వివాదాలను స్నేహపూర్వకంగా, వేగవంతంగా పరిష్కరించుకోవడం వల్ల ప్రజలకు సమయం, ధనం ఆదా అవుతుందని ఆమె పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజలు ఈ విధమైన అవకాశాలను వినియోగించుకోవాలని కోరారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌లో తెలంగాణలోని హైదరాబాద్ , మల్కాజిగిరి జిల్లాల తర్వాత మూడోవ స్థానంలో సిద్దిపేట జిల్లా అత్యధిక సంఖ్యలో కేసుల పరిష్కారాలను నమోదు చేసి అగ్రస్థానంలో నిలిచిందని,ఈ విజయవంతమైన కార్యక్రమానికి సహకరించిన న్యాయమూర్తులు, న్యాయవాదులు, పోలీసు అధికారులు, సిబ్బంది మరియు సంబంధిత శాఖలందరికీ సిపి అభినందనలు తెలిపారు.

# ఏఎంసి చైర్మన్ గా దేవులపల్లి యాదగిరి



అక్షర కలం సిద్దిపేట మార్చి 29:

నంగునూరు మండల ఏఎంసి చైర్మన్ గా దేవులపల్లి యాదగిరి నియామకమయ్యారు. ఈ మేరకు మంత్రి వివేక్ వెంకటస్వామి, నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా దేవులపల్లి యాదగిరి మాట్లాడుతూ కష్టపడే నాయకులకు కాంగ్రెస్ పార్టీలో ఎప్పుడు గుర్తింపు ఉంటుందన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి దక్కడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి వివేక్ వెంకటస్వామికి, నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ కి, మైనంపల్లి హనుమంతరావుకి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# సత్యసాయి సేవలు వినియోగించుకోవాలి..

**– భీస్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రాజ్ కుమార్ రెడ్డి...**

(అక్షర కలం,నారాయణపేట జిల్లా రిపోర్టర్,మార్చి ,29 )

సత్యసాయిబాబా సేవలు మరింత విస్తృత పరచాలని భీస్మరాజ్ ఫౌండేషన్ చేర్మెన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి, నారాయణపేట సత్యసాయి సేవ సమితి కన్వీనర్ చిట్టెం మాధవ రెడ్డి అన్నారు. ఆదివారం దామరగిద్ద మండల పరిధిలోని క్యాతన్ పల్లి వీరభద్రేశ్వర స్వామి దేవాలయంలో పూజారి శరణమయ్య స్వామి, ఆలయ కమిటీ అధ్యక్షుడు నారాయణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. గతంలో సత్యసాయి నీటి పథకం ద్వారా నారాయణపేట జిల్లాకు తాగునీరు అందించిన ఘనత సత్యసాయి బాబాదేనని స్పష్టం చేశారు. సాయి భక్తులందరు సామజికసేవ కార్యక్రమల్లో పాల్గొనలని సూచించారు. సామాజిక సేవలతో పేద ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. ఈ సందర్భంగా సామాజిక సేవలు చేసే నాయకులకు,పాత్రికేయు లను, ఘనంగా సన్మానించారు. అనంతరం 30మంది నిరుపేదలకు దుస్తులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో రగోత్తమచారి, శివకుమార్ స్వామి, మల్లికార్జున్, ఆనంద్ చారి. మొహన్ కుమార్, శివరాజ్, మహిళా సభ్యులు, సాయి భక్తులు పాల్గొన్నారు.





# సామాజిక సేవా కార్యక్రమాల్లో కోదాడ పబ్లిక్ క్లబ్‌ను అగ్ర స్థానంలో నిలుపుతాం

**వినోదం, వికాసం, విజ్ఞానం క్లబ్ లక్ష్యాలు నెరవేర్చుతాం**

**కోదాడ పబ్లిక్ క్లబ్ ను ఆదర్శంగా నిలుపుతాం**

**నూతన పాలక వర్గం ఏక గ్రీవ ఎన్నికకు పెద్దలకు కృతజ్ఞతలు**

**కోదాడ పబ్లిక్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు కత్రం సీతారాం రెడ్డి, పోటు రంగారావు**

**ఘనంగా కోదాడ పబ్లిక్ క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం**

అక్షరకలం కోదాడ



సామాజిక సేవా కార్యక్రమాల్లో కోదాడ పబ్లిక్ క్లబ్ ను అగ్ర స్థానంలో నిలుపుతాం అని కోదాడ పబ్లిక్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు కత్రం సీతారాం రెడ్డి, పోటు రంగారావు లు అన్నారు. ఆదివారం కోదాడ పబ్లిక్ క్లబ్ లో నిర్వహించిన నూతనంగా పాలక వర్గ ప్రమాణ స్వీకారం లో పాలక వర్గ సభ్యులతో కలిసి ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం మాట్లాడుతూ క్లబ్ నియమ నిబంధనలు పాటిస్తూ క్లబ్ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. క్లబ్ లక్ష్యాలు వినోదం, వికాసం,విజ్ఞానం సాధించేందుకు పాలక వర్గం కృషి చేస్తుందన్నారు. నూతన పాలక వర్గం కు సీనియర్ సభ్యులు పూర్తి సహాయ సహకారాలు అందించాలన్నారు. అందరి సూచనలు సలహాలు పాటిస్తూ, గౌరవ సభ్యుల సహకారం తో కార్య క్రమాలు నిర్వహిస్తూ తమ పదవులకు న్యాయం చేస్తామన్నారు. 1968 లో క్లబ్ ఏర్పడిన నాటి నుండి అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి దన్నారు. తమ పాలక వర్గం ఎన్నికకు సహకారం అందించిన మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి, మాజీ మంత్రి వీరేపల్లి లక్ష్మీనారాయణ,మాజీ ఎమ్మెల్యే లు వేనెపల్లి చందర్ రావు, బొల్లం మల్లయ్య యాదవ్, ఎన్నికల అధికారి ఎస్ఆర్ కే మూర్తి లకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా అధ్యక్ష కార్యదర్శులతో పాటు కార్యవర్గం లోని ఉపాధ్యక్షులు తోట రంగారావు, గుండపునేని వెంకట సత్యనారాయణ ,సంయుక్త కార్యదర్శి గా వంగవీటి గురునాథం,కోటమర్తి విద్యాసాగర్ రావు, కార్యవర్గ సభ్యులు గా తమ్మనబోయిన రామయ్య, అమరనాయిని శేషగిరిరావు, సుంకర సత్యనారాయణ, మేకల ప్రతాప్, ముంద్రా రవికుమార్, ఇర్ల నాగమునీందర్ రెడ్డి, కుక్కడపు వెంకటేశ్వర్లు (బాబు )లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సీనియర్ సభ్యులు మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, మాజీ సర్పంచ్ పారా సీతయ్య, పైడిమరి సత్తిబాబు, రావెళ్ల సీతారామయ్య, భరత రెడ్డి, నాగార్జున, పట్టాభిరెడ్డి, చింతలపాటి శ్రీను, వెంకటేశ్వరరావు గౌరవ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ బోర్డు పైన విజిలెన్స్ కేసు పెట్టిన రాష్ట్ర ప్రభుత్వ వైఖరి గర్వహానీయం

**సింగరేణి కాలరీస్ వర్కస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్.**

అక్షర కలం / ఇల్లందు.

మెడికల్ బోర్డు పైన విజిలెన్స్ కేసు, ఏసీబీ, కేసులు పెట్టిన రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని,ఓపెన్ కాస్ట్ ల్లో జరిగిన టెండర్ల అవినీతి పైన విజిలెన్స్, ఏసీబీ కేసులు ఎందుకు పెట్టరని? సింగరేణి కాలరీస్ వర్కస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ ప్రశ్నించారు. 30 వ తేదీన కొత్తగూడెం హెడ్ ఆఫీసు ముట్టడి కి తరలి రావాలని కార్మికవర్గానికి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ పిలుపునిచ్చారు. సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యం వీడకుంటే వచ్చే,ఏప్రిల్ నెలలో సింగరేణిలో సమ్మె పోరాటాన్ని చేపడతామని కొరిమి రాజ్ కుమార్ పేర్కొన్నారు. ఈనెల 18న శ్రీరాంపూర్ నుంచి ప్రారంభించిన సేవ్ సింగరేణి జాత 29 న ఉదయం కెఓసి కి చేరుకోవడంతో ఈ సందర్భంగా కొయగూడెం ఓసిలో బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్ అధ్యక్షతన పిట్ సమావేశంలో కొరిమి రాజ్ కుమార్ పాల్గొని ప్రసంగించారు. సింగరేణిలో కార్మికులకు సంబంధించిన మెడికల్ బోర్డు ను ఏర్పాటు చేయడంలో యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని వీరి మూలాన నేడు 300 మంది కార్మికుల డిపెండెంట్ లకు ఉద్యోగాలు ఇవ్వకపోవడంతో వారి కుటుంబాలు నేడు అప్పుల ఊబిలో కూరుకు పోయాయని రాజ్ కుమార్ స్పష్టం చేశారు. మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోయినా ఫలితం లేకుండా పోయిందని ఆరోపించారు. గత సంవత్సరం ఏసీబీ కేసు నమోదు అయిందనే సాకుతో మెడికల్ బోర్డు నిర్వహణను ఆపివేశారని,కార్పొరేట్ మెడికల్ బోర్డును అవినీతిరహితంగా నడపడంలో సింగరేణి యాజమాన్యం పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి యాజమాన్యం కుంటి సాకులతో బోర్డు ఆపివేసిందన్నారు. సింగరేణి సంస్థలో పెరిగిన రాజకీయ జోక్యం వల్ల కొత్త బొగ్గు గనులు రావడంలేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అనారోగ్యాలతో డ్యూటీలు చేయలేని కార్మికులను నాగాల పేరుతో కార్మికుల పై చర్యలు తీసుకోవడం దుర్మార్గమన్నారు. సింగరేణి కార్మికుల సొంతింటి కల నెరవేర్చేందుకు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేసిన విజ్ఞప్తి ని అంగీకరించిన సింగరేణి యాజమాన్యం సానుకూలంగా స్పందించినప్పటికీ ఇంకా అ సమస్యపై కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. సింగరేణికి విద్యుత్ సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వం బకాయిగా ఉన్న రూ,51 వేల కోట్లు నేటికీ రాష్ట్ర ప్రభుత్వం చెల్లించకపో చెల్లించకపోవడంతో సంస్థ దివాలా తీస్తుందన్నారు. సింగరేణిలో పెరిగిన రాజకీయ జోక్యం వల్లె కొత్త బొగ్గు గనులు రావడం లేదు అన్నారు. సింగరేణిలో డిస్మిస్ కార్మికుల సమస్యను పరిష్కరిస్తామనికార్మికుల సౌకర్యార్థం హైదరాబాదులో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మిస్తామని యాజమాన్యం కార్మికులను మభ్యపెడుతూ ఇప్పటికీ కాలయాపన చేస్తున్నారు. సింగరేణిలో కార్మికుల సమస్యల పరిష్కారం పై సింగరేణి యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని సమస్యల పరిష్కారం కొరకు వచ్చే నెలలో వచ్చేనెల ఏప్రిల్ లో సింగరేణ వ్యాప్తంగా బొగ్గు గని కార్మికుల చేపట్టే సమ్మె ను విజయవంతం చేయాలనీ రాజ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు వైవి రావు, కె సారయ్య, ముస్కే సమ్మయ్య, వీరభద్రరావు,బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్, బ్రాంచ్ ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సిపిఐ పట్టణ కార్యదర్శి బాస శ్రీనివాస్, బ్రాంచ్ సహాయ కార్యదర్శి కొంగర వేంకటేశ్వర్లు, బ్రాంచ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి బానొత్ బాలాజీ, జయరాజ్, సర్వర్, సామల శ్రీనివాస్, దాట్ల శ్రీకాంత్, వేంకట నర్సయ్య, ఇబ్రహీం, కరుణ శంకర్,బండి సీతారాములు, ఉమామహేశ్వరరావు,వినయ్ బాబు, తదితరులు పాల్గొన్నారు.



అక్షర కలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# సీతారామ ప్రాజెక్టు పనుల వద్ద రైతు సంఘం నాయకులు

### సీతారామ ప్రాజెక్టు పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధి కనపర్చాలి

### అండర్ టన్నెల్ పనులు ప్రారంభించాలి

### ప్రాజెక్టు పూర్తికి ముగ్గురు మంత్రులు బాధ్యత తీసుకోవాలి

### సీతారామ ప్రాజెక్టు పనులను పరిశీలించిన రైతు సంఘం

**అక్షర కలం/ కారేపల్లి:**

కారేపల్లి : ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సాగునీరు అందించే సీతారామ ప్రాజెక్టుకు పూర్తికి ప్రభుత్వం చిత్తశుద్ధితో నిధులు కేటాయించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. సీతారామ ప్రాజెక్టుకు సంబంధించి చీమలపాడు వద్ద అండర్ టన్నెల్ నిర్మాణం చేసే గుట్టల ప్రాంతాన్ని ఆదివారం తెలంగాణ రైతు సంఘం బఅందం పరిశీలించింది. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ గోదావరి జలాలు ఉమ్మడి ఖమ్మం జిల్లా కు అందాలని మాజీ పార్లమెంట్ సభ్యులు తమ్మినేని వీరభద్రం 100 రోజుల మహాప్రస్థానం గోదావరి జలాల సాధన పాదయాత్రతో దుమ్ముగూడెం ప్రాజెక్టు వెలుగులోకి వచ్చిందన్నారు. సీతారామ ప్రాజెక్టు గా పేరుమారిన ఈ ప్రాజెక్టు ద్వారా ఖమ్మం జిల్లా లో కామేపల్లి, కారేపల్లి, రఘునాధపాలెం, ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం, కుసుమంచి మండలాల్లో భూములకు సాగునీరు అందించటం తో పాటు నాగార్జునసాగర్ ఆయకట్టు రెండున్నర లక్షల ఎకరాలకు





సాగునీరు అందించనుందన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం పాపకొల్లు గుట్టల వరకు ప్రధాన కాలువలు పూర్తి అయ్యాయని, ఖమ్మంజిల్లాలో తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు వద్ద పనులు జరిగాయని తెలిపారు. సీతారామ ప్రాజెక్టు ప్రధాన పనులు లో కారేపల్లి మండలం చీమలపాడు, జూలూరుపాడు మండలం పాపకొల్లు గుంటల్లో 2 కిలోమీటర్ల అండర్ టన్నెల్ నిర్మాణం పనులు చేయాల్సి ఉందన్నారు. ప్రభుత్వం మాత్రం దీర్ఘ కాలం పట్టే పనులు ప్రారంభం చేయకుండా కేవలం మట్టి కాలువలు, త్రవ్వకం చేయడం ఆశ్చర్య పరుస్తుందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా లో 7 లక్షల ఎకరాల భూములకు సాగునీరు అందించే సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయుటకు అవసరమైన నిధులు బడ్జెట్లో కేటాయింపులు చేయకుండా కేవలం రూ.336 కోట్లు మాత్రమే కేటాయించారని, బడ్జెట్ ప్రతిపాదనలు సవరించి కేటాయింపులు పెంచాలని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లా లోని ముగ్గురు మంత్రులు సీతారామ ప్రాజెక్టు పూర్తి చేసి గోదావరి జలాల అందించేందుకు భాధ్యత వహించాలన్నారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండెబోయిన నాగేశ్వరరావు లు మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు కాలువల నిర్మాణం కోసం భూ సేకరణ లో నిర్వాసిత రైతులకు వేరు వేరు భూమి ధరలు నిర్ణయించి పరిహారం అందించడం సరికాదన్నారు. భూములు కోల్పోయిన రైతులందరికి ఎకరాకు రూ.25 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు పూర్తి అయ్యే వరకు సేకరించిన భూమిలోని పంట ఫలసాయం రైతులకే చెందాలని దీనిపై మంత్రులు స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి వజ్జా రామారావు, నాయకులు మద్దెల నాగయ్య, ఎర్రిపోతు భద్రయ్య, సూరపాక ధనమ్మ, దారవత్ వినోద్, మాడపాటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా ఆకారం రమేష్

**మందమర్రి, మార్చి 29 అక్షర కలం ప్రతినిధి:**



జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా పట్టణానికి చెందిన ఆకారం రమేష్ ను నియమిస్తూ, కాంగ్రెస్ అధిష్టానం ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో ఎన్ఎస్యుఐ, యూత్ కాంగ్రెస్ లో చురుగ్గా పాల్గొని గత అసెంబ్లీ ఎన్నికల్లో చెన్నూరు అభ్యర్థి విజయంలో కీలకపాత్ర పోషించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్నటువంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, పార్టీ మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకంతో బాధ్యతను అప్పగించిన రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, డిసిసి అధ్యక్షులు పిన్నింటి రఘునాథ్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.

## బీబీనగర్ లో వైభవంగా సీతారాముల రథోత్సవం

**అక్షర కలం బీబీనగర్**

బీబీనగర్ మండల కేంద్రంలో శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా ఆదివారం శ్రీసీతారాముల రథోత్సవాన్ని అంగరంగవైభవంగా నిర్వహించారు. శ్రీ వేణుగోపాల స్వామీ వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ స్వామీ వారి చక్రవరి సేవలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు గోలి ప్రణీత పింగళి రెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు ఈ వేడుకల్లో బీబీనగర్ ఉప సర్పంచ్ గోలినర్సింహారెడ్డి, వార్డ్ సభ్యులు నెల్లుట్ల శ్రీశైలం, బురి సుదర్శన్, ఆకుల రవీందర్, కాసుల మహేష్ , పిట్టల శ్రీనివాస్ ముదిరాజ్ , రోడ్డ శీను, దయానంద్ చారి, చింతపట్ల నరహరి, బింగి అచ్చయ్య యాదవ్, వేముల శ్రీకాంత్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ లో రాంనగర్ బంధం పురోహితుడు అక్కడికక్కడే మృతి



**మిర్యాలగూడ మార్చి 29 అక్షర కలం**

మిర్యాలగూడ పట్టణంలోనే రాంనగర్ బంధం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ పురోహితుడు మృతి చెందారు. వేగంగా వచ్చిన లారీ బైక్ను బలంగా ఢీకొట్టడంతో పాలకవీడుకు చెందిన కందాల హరికృష్ణ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతుడు కందాల విజయమ్మ కుమారుడిగా గుర్తించారు. హరికృష్ణ మృతితో ఆయన కుటుంబంలో తీవ్ర విషాదం అలుముకుంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు.

## అనాధ బాలికకు ఆశ్రయం కల్పించిన సామాజిక కార్యకర్త



**యాదాద్రి భువనగిరి అక్షర కలం**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఎటు వెళ్ళాలో తెలియక తిరుగుతున్న మైనర్ అనాథ బాలికను సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ చైల్డ్ లైన్ సభ్యురాలు నందికి ఆదివారం అప్పగించారు. వివరాల్లోకి వెళితే మెడ్చల్ జిల్లాకు చెందిన మైనర్ బాలిక " అఖిల" కు తల్లిదండ్రులు లేరు. ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో ఉండి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పూర్తి చేసిన అఖిల వేసవి సెలవులు రావడంతో హాస్టల్ మూసివేయడం తో కొన్ని రోజులు స్నేహితుల ఇంట్లో ఉంది . ఆదివారం భువనగిరి కి వచ్చి, ఎటు వెళ్ళాలో తెలియక, హోటల్ సిబ్బందికి విషయం వివరించింది. బస్టాండ్ లో ఒంటరిగా ఉన్న అఖిల ను సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ మాట్లాడి బాల సదనంలో చేర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక తెలంగాణ ఉద్యమకారుల సంఘం మహిళ విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు బాకారం లావణ్య, మమత, చైల్డ్ లైన్ సిబ్బంది నందిని పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి

**మందమర్రి, మార్చి 29 అక్షర కణం ప్రతినిధి:**



యువత దురాలవాటులకు దూరంగా సన్మార్గంలో నడుస్తూ క్రీడల్లో సామాజిక సేవా రంగాల్లో రాణించాలని సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కాకా వెంకటస్వామి శ్రామిక శక్తీ అవార్డు గ్రహీత తుంగపిండి రామ్ చందర్ కోరారు. పట్టణం లోని సింగరేణి హైస్కూల్ మైదానంలో గత వారం రోజులుగా జరుగుతున్న గ్రౌండ్ టీం సీజన్ 2 టోర్నమెంట్ విజేతలకు పట్టణ సీనియర్ పాత్రికేయులు చందర్, కాంగ్రెస్ నాయకులు సజ్జు, ఆటో యూనియన్ మొయ్య రాంబాబు లతో కలిసి ఆదివారం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, క్రీడల్లో గెలుపోటములు సహజమని ఓటమితో కృంగి పోకుండా గెలుపు కోసం మెలకువలు పాటిస్తూ క్రీడల్లో రాణించాలన్నారు. ఈ టోర్నమెంట్ లో విన్నర్ గా కానిస్టేబుల్ (రైటర్) శ్రీను జట్టు నిలువగా, రన్నర్ గా మింటూ జట్టు లు నిలిచాయి. మోస్ట్ వాల్యూబుల్ ప్లేయర్, బౌలర్ గా దాసరి నవీన్, బెస్ట్ బ్యాటర్ శ్రావణ్ (మింటు), బెస్ట్ ఫీల్డర్ గా మద్రి అయిలన్న లు ఎంపికయ్యారు. జట్టు విజయంలో కీలక పాత్ర వహించిన బియ్యపు రవి, కరుణాకర్, రాము, సాగర్, శేఖర్, శ్రీను, రాజేందర్ లకు, రన్నర్ టీం సభ్యులకు మెడల్స్ అందచేసి వేసి అభినందించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్ర స్థలాన్ని చదును చేయించిన కాంగ్రెస్ నాయకులు

**అక్షర కలం బీబీనగర్**

బీబీనగర్ మండలంలోని పడమటి సోమారం గ్రామంలో రైతు సంఘం ఆధ్వర్యంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో రైతు కొనుగోలు కేంద్రం కోసం





ప్రభుత్వ స్థలాన్ని ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు చదును చేయించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి , పొట్టోల శ్యామ్ గౌడ్ , గ్రామ సర్పంచ్ బద్దం అంజయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తి రెడ్డి, పి ఏ సి ఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, మాజీ జడ్పీటీసీ సందిగారి బస్వయ్య, నాయకులు గడ్డం బాల్ రెడ్డి, వాకిటి సంజీవ రెడ్డి, ఉపసర్పంచ్ తంతరపల్లి ప్రదీప్ గౌడ్, రైతు సంఘశీ చైర్మన్ ఎర్రబోతు శ్రీనివాస్, ఆల్వ రామకృష్ణ రెడ్డి, బొమ్మగోని బస్వయ్య గౌడ్,ఆల్వ మోహన్ రెడ్డి, కుంబం భాస్కర్ గౌడ్, ఆలేటి రామ్ కొండల్, ఆల్వ ఆనంత రెడ్డి, బద్దం బిక్షపతి, ఆల్వ లింగా రెడ్డి, కుంబం సుభాష్, బలరాం, కిషోర్ రెడ్డి, అల్వా భారత్ రెడ్డి ,కుదుస్, ఉస్మాన్, రైతులుపాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు సహకరించిన ఎమ్మెల్యే కుంబం అనిల్ కుమార్ రెడ్డి కి రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

## అతివేగం అతి ప్రమాదకరం

### ద్విచక్ర వాహనదారులు హెల్మెంటు ధరించాలి

### రోడ్డు భద్రతపై అవగాహన కల్పించిన ఎస్ఐ క్రాంతి కుమార్

**అక్షరకలం తుంగతుర్తి**

తుంగతుర్తి మండల పరిధిలో గానుగుబండ ఎక్స్ రోడ్డు వద్ద ఆదివారం పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో రోడ్డు భద్రత పై




ప్రజలకు, వాహనదారులకుఅవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై క్రాంతి కుమార్ సామాజిక అంశాలు అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత, సైబర్ మోసాల నివారణ, డ్రగ్స్ గంజాయి నిర్మూలన, సామాజిక భద్రత పౌరుల బాధ్యత అంశాల పట్ల అవగాహన కల్పించి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారూ. రోడ్డు ప్రయాణ సమయంలో నియమ నిబంధన పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. వాహనాలపై పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించడం ప్రయాణికులను రవాణా చేయడం వల్ల వాహనం అదుపుతప్పి ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని అన్నారు. పిల్లలకు వాహనాలు ఇవ్వడం ప్రమాదమని పిల్లలకు వాహనాలు ఇచ్చినట్లయితే అవగాహన లోపంతో వేగంగా వాహనాలను ప్రమాదాలకు గురవుతూ ఇతరులను ప్రమాదాలకు గురి చేస్తారని తెలిపారు. పెద్ద వాహనదారులు ప్రయాణ సమయంలో జంక్షన్లు, ప్రమాదాల స్థలాలు, గ్రామీణ రోడ్ల వద్ద అప్రమత్తంగా వాహనాలు నడపాలని అన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం వల్ల అనుకోని రోడ్డు ప్రమాదాలలో ప్రాణాపాయం నుండి రక్షణ పొందవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వాహనదారులు, పాల్గొన్నారు.

## ప్రపంచ శాంతిని భంగం చేస్తున్న యుద్ధం ఆగాలి: ప్రొఫెసర్ కోదండరాం:

హైదరాబాద్ : మార్చి 29,( అక్షర కలం న్యూస్ ):
అమెరికా మరియు ఇజ్రాయిల్ కలిసి ఇరాన్‌పై కొనసాగిస్తున్న యుద్ధాన్ని వ్యతిరేకిస్తూ, ఈ యుద్ధం వలన భారతదేశంతో పాటు ప్రపంచ దేశాలపై కలిగే ప్రభావాలను ప్రజలకు తెలియజేయడానికి "యుద్ధ వ్యతిరేక ర్యాలీ"ను హైదరాబాద్‌లో నిర్వహించారు. యుద్ధ వ్యతిరేక కమిటీ ఆధ్వర్యంలో చార్మినార్ నుంచి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ వరకు జరిగిన ఈ ర్యాలీలో ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, వివిధ రాజకీయ పార్టీలు మరియు పౌర సమాజ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టి.జే.ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ ప్రపంచ శాంతిని భంగం చేస్తున్న ఈ అన్యాయ యుద్ధాన్ని తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. యుద్ధాల వల్ల




సాధారణ ప్రజలే తీవ్రంగా నష్టపోతారని, ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాలపై దాని ప్రభావం ఎక్కువగా ఉంటుందని ఆయన తెలిపారు. భారతదేశ ప్రజలపై పెరుగుతున్న ధరల భారం, ఇంధన సమస్యలు వంటి అంశాలకు ఈ యుద్ధం కారణమవుతుందని పేర్కొన్నారు. ర్యాలీ ముగింపులో ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో సభ నిర్వహించారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో యుద్ధానికి వ్యతిరేకంగా తీర్మానం చేయాలని ఆ సభలో యుద్ధ వ్యతిరేక కమిటీ తీర్మానించింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ, సీపీఐ, సిపిఎం, తెలంగాణ జన సమితి, సీపీఐ – న్యూడెమోక్రసీ, మాస్ లైన్, ఆమ్ ఆద్మీ పార్టీ, ఇండియన్ లేబర్ వర్కర్స్ ఫేడరేషన్ ( ఐ.ఎల్.డబ్లు.ఎఫ్ ),ఎం.బి.టి మరియు ప్రజా సంఘాలు, పౌర హక్కుల సంఘం, టి.పి.జాక్, తెలంగాణ ఉద్యమకారుల సంఘం, జమాతే ఇస్లాం, దిశా, విరసం తదితర ప్రజా పౌర సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా యుద్ధ వ్యతిరేక భావజాలాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని నాయకులు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో టిజేఎస్ పార్టీ రాష్ట నాయకుల పార్టీ ప్రధాన కార్యదర్శులు భైరి రమేశ్, నిజ్జన రమేశ్, పల్లె వినయ్, ఆశప్పా, రాష్ట్ర ఎస్సి సెల్ అధ్యక్షులు చంద్రగిరి సత్యనారాయణ, ముధోల్ ఇన్చార్జి సర్దార్ వినోద్,నల్లగొండ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, రంగారెడ్డి అధ్యక్షులు దార సత్యం, గ్రేటర్ అధ్యక్షులు నర్సయ్య, పఠాన్చెరువు. ఇన్చార్జి హనుమంత్ రెడ్డి, మహమ్మద్ ముజాయిద్, రంగారెడ్డి, నేటి యుద్ధ వ్యతిరేక ర్యాలీ దార్శికుడు, గ్రేటర్ హైదరాబాద్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ అఫ్జల్ భాయ్, యవజన విద్యార్థి నాయకుడు సలీంపాష, మేడ్చల్ జీల్లా అధ్యక్షులు భద్రగామీ ఆంజనేయులు, ప్రశాంత్, శేఖర్, బట్టల రాంచందర్, రసూల్, లీగల్ అడ్వైజర్ ఇస్మాయిల్, లక్ష్మణ్, జహురోద్దీన్, తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేదలకు ప్రభుత్వ భూమిని పంచాలి...టీవీవీయూ రాములు



(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, మార్చ్,29)

నిరుపేదలకు ప్రభుత్వ మిగులు భూమిని పంచాలని తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ జిల్లా కోఆర్డినేటర్ కె.రాములు, మండల కోఆర్డినేటర్ జే.మానస అన్నారు. ఆదివారం నారాయణపేట జిల్లా ధన్వాడ మండల కేంద్రంలో యూత్ కోఆర్డినేటర్ కవిత ఆధ్వర్యంలో ల్యాండ్ లెస్ డే అంటే భూమిలేని నిరుపేదలకు ప్రభుత్వం గుర్తించి మిగులు భూమి గుర్తించి ఇచ్చే రోజును పురస్కరించుకొని కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కే.రాములు మాట్లాడుతూ దళితులకు మరియు ఆదివాసీలకు అసైన్మెంట్ భూములు ఎక్కడున్నా వాటిని అధికారులు గుర్తించి నిరుపేదలకు మహిళల పేర్లమీద 5 ఎకరాల భూమిని పంచి వాటికి పట్ట ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే భూమిలేని ప్రతి కుటుంబానికి భూమి ఇవ్వాలని ఇక్కడ గత 30 సంవత్సరాల కెళ్ళి బీడీ కార్మికులు తమ జీవనోపాధి కోసము బీడీలు చుట్టుతో తమ జీవనోపాధి గడుపుతున్నారని వాళ్లకు భూమి లేదు ఇల్లు లేదు వాళ్ళు కిరాయికి ఇల్లు తీసుకొని వాటికి రెంటు కట్టుకుంటా ఇంటి ఖర్చులకు వాడుకుంటా తమ పిల్లల్ని చదివించడానికి వచ్చిన డబ్బులు సరిపోవటం లేదని వాపోయారు. రోజువారి కూలీ 200 రూపాయలు ఇస్తారని నెలకు 6000 రూపాయలు వస్తది అని పనిచేసిన నెలకు డబ్బులు ఇస్తారని వాటిలో 2000 రూమ్ కిరాయి కట్టుకొని నాలుగు వేల తోనా ఆహార సరుకులు నెలకు సరిపోవడం లేదు మాకు ఏమైనా జబ్బు వచ్చినా ఆసుపత్రికి చూపించుకోవడానికి డబ్బులు లేకుంటవి అని తెలిపారు. ప్రభుత్వము వారిని గుర్తించి వారికి భూమి ఇవ్వగలరని కోరారు. ఈ కార్యక్రమంలో బీడీ కార్మికులు, ఉపాధి కార్మికులు మరియు వ్యవసాయ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# అక్షరమాల పరీక్షలు విజయవంతం ;

(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, మార్చ్,29)



నారాయణపేట మండలంలో అక్షరమాల ప్రోగ్రామ్‌లో భాగంగా చదువురాని మహిళలకు అక్షరాలు నేర్పిన అమ్మలకు ఆదివారం (మార్చి 29, 2026) పరీక్షలు నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఈ పరీక్షలు జరిగాయి.పరీక్ష కేంద్రానికి డీఈఓ గోవిందరాజులు, డీపీఎం గోవిందు, ఏపీఓ అనిల్, ఏపీఎం చెన్నప్ప, సిసిసి హనుమంతు, వివోలు, ఎంఎంఎస్ అకౌంటెంట్‌లు సందర్శన చేసి అభ్యర్థులతో మాట్లాడారు. జిల్లా అధికారులు వివిధ గ్రామాల్లో పరీక్షలను తనిఖీ చేశారు.ఈ కార్యక్రమం ద్వారా మహిళలు అక్షరాలు ఆచరణలోకి తెచ్చుకుని, స్వావలంబన పట్టేలా అవకాశం లభించింది.ఈ కార్యక్రమంలో వివో ఏలు ,సుజాత ,ఉమా ,జయశ్రీ బాలసుధ ,వెంకటలక్ష్మి, అకౌంటెంట్ చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్ హైదరాబాద్ లో ఐ.ఎల్.డబ్లు.ఎఫ్ నియోజకవర్గ కన్వీనర్లకు నియామక పత్రాలు అందజేసిన చైర్మేన్ మీర్ ఇనాయత్ ఆలీ భాఖ్రి:

హైదరాబాద్ : మార్చి 29'( అక్షర కలం న్యూస్ ):

ఇండియన్ లేబర్ వర్కర్స్ ఫెడరేషన్ కి చెందిన గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని నియోజకవర్గాల కన్వీనర్స్ ను ఎంపిక చేసి వారికి నియామక పత్రాలను దారుషిఫా ప్రధాన కార్యాలయం లో ఆదివారం ఆ సంస్థకు చెందిన చైర్మన్ మీర్ ఇనాయత్ అలీ భాఖ్రి



అందజేశారు. ప్రస్తుతం పశ్చిమ ఆసియాలో జరుగుతున్న యుద్దాల వలన ఆటో, టాక్సీ డ్రైవర్లకు గ్యాస్, పెట్రోల్ చమురు వాడకానికి దొరకక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారి సమస్యలు పరిష్కారం కోసం ఈ నగర నియోజకవర్గం ఇన్చార్జిలనునియమించినట్లం ఇనాయత్ అలీ భాఖ్రీ మీడియాతో పేర్కొన్నారు.పెట్రోల్ పంపుల్లో ఆటో డ్రైవర్లకు గ్యాస్ దొరకక, బతుకు భారం పెరిగి అవస్థలు పడుతున్న వారి సమస్యలు పరిష్కరించడానికి నియోజకవర్గం కన్వీనర్లు అంకిత భావంతో పని చేయాలని పిలుపునిచ్చారు. రేపటి నుండి పెట్రోల్ పంపులలో పర్యటిస్తామనిగ్యాస్ సమస్యలు పరిషచకరిస్తామని ఇనాయత్ అలీపేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగరంలోని వందలాది మంది ఆటో డ్రైవర్లతో పాటు ఐ. ఎల్. డబ్లు. ఎఫ్ నాయకులు ఫ్యూచర్ సిటి కన్వీనర్ ఉస్మాన్, టోలిచౌకిమమ్మద్ యాకూబ్, షేక్ మాజీద్, అక్రమ్ ఖాన్, ఆసీఫ్ బేగ్, ఇండియన్ లేబర్ వర్కర్స్ వారు పాల్గొన్నారు.

# చిర్రకుంటలో అమ్మకు అక్షరమాల పరీక్షలు

మందమర్రి మార్చి 29 అక్షర కలం: ప్రతినిధి

మండలంలోని చిర్రకుంట గ్రామం లోని స్వయం సహాయక సంఘాల సభ్యులకు అమ్మకు అక్షర మాల కార్యక్రమంలో భాగంగా ఆదివారం పరీక్షలు నిర్వహించారు. స్వయం సహాయక సంఘాల్లోని సభ్యులలో చదువు రాని వారిని గుర్తించి 60 మంది మహిళ లకు అమ్మకు అక్షరమాల కార్యక్రమంలో భాగంగా విద్యాబోధన చేపట్టారు. విద్యాబోధన పూర్తి కావడంతో వారికి పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ రామటెంకి శ్రీలత, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందె రాంచందర్, పాఠశాల ప్రిన్సిపాల్ షమీనా సుల్తానా, కాంగ్రెస్ నాయకులు రామటెంకి తిరుపతి, ఒడ్నాల సాయి, గ్రామ సమాఖ్య అధ్యక్షులు పద్మ , సంధ్య, పొదుపు సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



# ఉల్లాసంగా సాగిన హ్యాపీ సండే కార్యక్రమం

## ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనిత సంతోష్

సంగారెడ్డి ప్రతినిధి, అక్షర కలం..





తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా సంగారెడ్డి పట్టణంలో హ్యాపీ సండే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వారంలో 6రోజులు తీరిక లేని కార్యక్రమాలతో గడిపే పట్టణ ప్రజలకు ఆదివారం రోజు ఆరోగ్యంతో పాటు ఉల్లాస భరిత కార్యక్రమాలు నిర్వహించాలనే ఉద్దేశ్యం తో పురపాలక సంఘం ఆధ్వర్యంలో హ్యాపీ సండే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యోగ తో పాటు డాన్స్ తో నిర్వహించే వ్యాయామాలు, కరాటే, వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథి మున్సిపల్ ఛైర్పర్సన్ కూన వనిత సంతోష్ మాట్లాడుతూ పట్టణ ప్రజలకు ఇలాంటి కార్యక్రమాలు అటవిడుపు లాగా ఉంటాయని, ఆరోగ్యం పట్ల అందరు శ్రద్ధ వహించాలని సూచించారు. తొందర్లోనే పార్క్ ప్రాంతంలో టాయిలెట్ ల నిర్మాణం చేపడుతామని తెలియజేసారు. మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఆదివారం విభిన్న కార్యక్రమాలతో ప్రజల ముందుకు వస్తామని చెప్పారు. ఈ కార్యక్రమం లో మునిసిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్, కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి, చీఖువీ డైరెక్టర్ లావణ్య, 31 వ వార్డ్ కౌన్సిలర్ సతీష్ రెడ్డి, మునిసిపల్ కౌన్సిల్ సభ్యులు ,యువజన సంఘాల నాయకులు కూన వేణు, యోగ గురువులు దత్, సోమలింగం,అన్ని శాఖల ఉద్యోగులు,వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ పెద్దలు, మునిసిపల్ సిబ్బంది, మెప్మా సభ్యులు, వాకర్స్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్యం, అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య





అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 29:

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య నిర్వహణ, అభివృద్ధి పనులను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య తెలిపారు. ఆదివారం జిల్లాలోని జైపూర్ మండలం ముదిగుంట గ్రామపంచాయతీలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు తీరును అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామీణ స్థాయి నుండి పారిశుద్ధ్య నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్లు, ఇతర అభివృద్ధి పనులను వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అంతర్గత రహదారులు, మురుగు కాలువల శుభ్రతను మరింత మెరుగుపరచాలని, ప్రతి రోజు ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని తెలిపారు. నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను సందర్శించి, లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణ పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు. పనులను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి అర్హులైన లబ్ధిదారులు సంక్షేమ ఫలాలు పొందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ బియ్యం, పెన్షన్‌ల వంటి సౌకర్యాలు అర్హులైన లబ్ధిదారులకు అందే విధంగా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని సూచించారు. గ్రామాభివృద్ధికి అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలని, సమస్యల పరిష్కారంపై అధికారులు తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి, పంచాయతీ కార్యదర్శికి పరిపాలన, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై పలు సూచనలు చేశారు. పన్నుల వసూలు, మురుగు కాలువ వ్యవస్థ శుభ్రత, వర్షపు నీటి సంరక్షణ వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసినందుకు గ్రామపంచాయతీ సిబ్బందిని అభినందించారు. ఈ మన్ కీ బాత్ కార్యక్రమంలో దేశ ప్రధానమంత్రి ప్రశంసించిన గ్రామపంచాయతీ లోని రూఫ్‌టాప్ రైన్‌వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాన్ని పరిశీలించారు. గ్రామంలో డ్రైనేజీల చివర కమ్యూనిటీ సోక్ పిట్స్ ఏర్పాటు చేసి నీటి సంరక్షణ చర్యలను బలోపేతం చేయాలని ఎంపిఓ, ఎపిఓ, పంచాయితీ కార్యదర్శికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి బాపు, ఎపిఓ, డిపిఎం సర్పంచ్, వార్డు సభ్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా మట్టల ఆదివారం వేడుకలు

మందమర్రి, మార్చి 29 అక్షర కలం ప్రతినిధి:

పట్టణంలోనీ వివిధ చర్చిలలో క్రైస్తవులు మట్టల ఆదివారం వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సిఎస్ఐ సెయింట్ థామస్ చర్చ్ సంఘ సభ్యులు సింగరేణి పాఠశాల మైదానం నుండి మార్కెట్ ఏరియాలో ఈత మట్టలు చేతపట్టి హోసన్న గీతం పాడుతూ పట్టణ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఆయా చర్చిల్లో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వ హించారు. ఈ సందర్భంగా చర్చి పాస్టర్ రేవ.బంటు జెర్మీయా మాట్లాడుతూ, ఏసుక్రీస్తు పునరుత్థాన పండుగను (ఈస్టర్) పురస్కరించుకుని ఆయన అనుభవించిన శ్రమ దినాలకు గుర్తుగా 40 రోజులపాటు క్రైస్తవులంతా ఉపవాసం లోను, దానధర్మం చేస్తారని అన్నారు. యేసుక్రీస్తు యెరుషలేములోకి ప్రవేశించిన రోజున మట్టలను అలంకరించి ఆయనకు




స్వాగతం పలుకుతారని గుర్తు చేశారు. ఉపవాసదీక్షలు ఆఖరి వారానికి చేరుకోవడంతో ఈ వారం రోజులపాటు చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించనున్నమని స్పష్టం చేశారు. అంతకు ముందు సండే స్కూల్ సూపర్డెంట్ సంతపురి సుమిత్ర-సునీల్ కుమార్ ల ఆధ్వర్యంలో సండే స్కూల్ కు చెందిన చిన్నారులు వివిధ రూపాల్లో యేసుక్రిస్తు పుట్టు పూర్వోత్తరాలు తెలిపేలా నిర్వహించిన సాంస్కతిక ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎస్ సునీల్ కుమార్, పి రాజశేఖర్, ఎం పద్మారావు, డి సామ్యూల్, టి క్రిష్టఫర్, ఎం క్రాంతి కిరణ్, ఎం మధుసూదన్ రావు, రీటారాణి, టి జీవన్ లు పాల్గొన్నారు.



# ఇల్లందు ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులుగా మాటేటి మధు, తాడూరి శేఖర్ ల ఎన్నిక.

అక్షర కలం / ఇల్లందు.

ఇల్లందు ప్రింట్ ఊ ఎలక్ట్రానిక్ మీడియా నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా మాటేటి మధు, (ప్రింట్ మీడియా) ప్రధాన కార్యదర్శిగా తాడూరి శేఖర్ ఎలక్ట్రానిక్ మీడియా ల నుండి ఆదివారం జరిగిన ఎన్నికలలో గెలుపొందారు. సీనియర్ పాత్రికేయులు కె. వెంకటేశ్వర్లు,ఏ. వెంకటేశ్వర్లు ఎన్నికల అధికారులుగా వ్యవహరించి ఈ ఎన్నికలను జరిపారు. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా తో కలిపి 27 మంది సభ్యులకు ఓటు హక్కు ఉండగా 27 మంది హాజరయ్యారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా ప్రింట్ మీడియా నుండి పోటీ చేసిన మాటేటి మధు సమీప అభ్యర్థి అబ్బూరి సునీల్ పై గెలుపొందారు. ఎలక్ట్రానిక్ మీడియా నుండి ప్రధాన కార్యదర్శిగా పోటీ చేసిన తాడూరి శేఖర్ తన సమీప అభ్యర్థిఎస్. నందు పై గెలుపొందారు. ప్రింట్ మీడియా నుండి సహాయ కార్యదర్శిగా పోటీ చేసిన గుగులోత్ రాజేష్ తన సమీప అభ్యర్థి చాంద్ పాషా పై గెలుపొందారు. సహాయ కార్యదర్శిగా ఎలక్ట్రానిక్ మీడియా నుండి పోటీ చేసిన ఎస్ కే రఫీ తన సమీప అభ్యర్థి చేని శివశంకరపై గెలుపొందారు. కాగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ ట్రెజరర్ గా గౌరిశెట్టి విజ్ఞాన్, ఉపాధ్యక్షులుగా ఆవుల భాస్కర్ (ప్రింట్ మీడియా), మరొక ఉపాధ్యక్షుడిగ (ఎలక్ట్రానిక్ ఛానల్ నుండి) 999 కే రవి, ఫ్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ ప్రచార కార్యదర్శిగా దాస్యం సురేంద్రబాబు లు ఎన్నికైనట్టు ఎన్నికల అధికారులు వ్యవహరించిన కే. వెంకటేశ్వర్లు, ఏ.వెంకటేశ్వర్లు ప్రెస్ క్లబ్ పాత్రికేయుల సమక్షంలో ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా గెలుపొందిన మాటేటి మధు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి గెలిపించిన పాత్రి కేయుల అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఇల్లందు ప్రింట్ అండ్ ఎలక్ట్రాన్ మీడియా ప్రెస్ క్లబ్ అభివృద్ధి పట్ల పాత్రికేయుల సమస్యలు, సంక్షేమం పట్ల అందరి సహకారంతో చిత్త శుద్ధితో కృషి చేస్తానని తెలిపారు.



# ఘనంగా టీ డీ పి ఆవిర్భావ దినోత్సవం...

జెండా ఆవిష్కరించిన సమితి సింగారం మాజీ సర్పంచ్ బచ్చల భారతి..





**అక్షర కలం/ పినపాక..**

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం దినోత్సవ సందర్భంగా మణుగూరు మండలంలో పార్టీ శ్రేణులు పలు విధులలో జెండా ఆవిష్కరణలు చేశారు. దీనిలో భాగంగా మణుగూరు సుమతి సింగారం కూడలి,మాజీ సర్పంచ్ బచ్చల భారతి పార్టీ జండా ను ఆవిష్కరణ చేశారు.అదే విధంగా తహశీల్దార్ కార్యాలయ ఎదుట రహదారిపై అడక్ కమిటీ సభ్యులు వట్టం నారాయణ దొర,మణుగూరు పార్టీ శ్రేణులు జెండా ఆవిష్కరణలు చేశారు.ఈ సందర్భంగా టీ డీ పి నాయకులు చిర్ర రవి,కొంద్రు అశోక్ ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు.అలాగే టీ డీ పి వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.కార్యక్రమం లో టీ డీ పి అడాక్ కమిటీ సభ్యులు వాసిరెడ్డి చలపతి రావు,వట్టం నారాయణ దొర,మల్లెడి లోకేష్,పూర్ణ ,మద్దెల భద్రయ్య,సత్యనారాయణ, హరి,యార్లగడ్డ రాజా,బచ్చలసుమేష్ ,దండమూరి రాంబాబు,ఉప్పలపాటి రాంబాబు. సూరిబాబు వాళ్ళ ఆంజనే, ఆంజనేయులు,భావ సింగ్ ,తాతా రామయ్య,మేదరమట్ల నాగేశ్వరరావు, ముమ్మనేని సత్యనారాయణ , ముసునూరి చంద్రావు ,శావా శ్రీదేవి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పనులకు వేగం పెంచాలి -- అదనపు కలెక్టర్ ఆదేశం

జానంపల్లి--ఆసిరెడ్డిపల్లి గ్రామపంచాయతీలో అభివృద్ధి పనులపై సమీక్ష

**గండీడ్. మార్చి 29. అక్షర కలం :**





మండలంలోని జానంపల్లి--ఆసిరెడ్డిపల్లి గ్రామపంచాయతీలో శనివారం అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) విస్తృతంగా పర్యటించి ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరును సమీక్షించారు. ముఖ్యంగా పేదల గృహావసరాలను తీర్చేందుకు చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. పనుల నాణ్యత, వేగం, లబ్ధిదారులకు అందుతున్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకుని అధికారులకు పలు సూచనలు చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఎటువంటి ఆలస్యం చోటు చేసుకోకుండా ప్రతి దశను సమయానికి పూర్తి చేయాలని స్పష్టం చేశారు. లబ్ధిదారులకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. అవసరమైన నిర్మాణ సామగ్రి సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని, పనుల్లో పారదర్శకత పాటించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా గ్రామంలోని నర్సరీని సందర్శించిన అదనపు కలెక్టర్, మొక్కల పెంపకం విధానాలను పరిశీలించారు. నర్సరీలో మొక్కల సంరక్షణ, నీటి నిర్వహణ, శుభ్రత వంటి అంశాలపై సిబ్బందిని ప్రశ్నించి, మరింత మెరుగైన నిర్వహణ కోసం సూచనలు చేశారు. గ్రామాల్లో పచ్చదనం పెంపొందించడంలో నర్సరీల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ప్రతి ఇంటికి మొక్కలు అందించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం అవసరమని, ప్రభుత్వ పథకాలు లక్ష్యిత వర్గాలకు పూర్తిస్థాయిలో చేరేలా గ్రామస్థులు కూడా సహకరించాలని పిలుపునిచ్చారు. గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న ఇతర అభివృద్ధి పనులపై కూడా సమీక్ష నిర్వహించి, పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# ఏప్రిల్ 4 న శాంతి ర్యాలీని జయప్రదం చేయండి...

పిలుపునిచ్చిన అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాలు.

**అక్షర కలం/ పినపాక.**







ఏప్రియల్ 4 న సాయంత్రం 5 గంటలకు మణుగూరు లో జరిగే యుద్ధ వ్యతిరేక శాంతి ర్యాలీని జయప్రదం చేయాలని మణుగూరు అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు ప్రజలను కోరారు. ఆదివారం మణుగూరు లోని స్నేహ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు, అమెరికా ప్రపంచ నియంతగా వ్యవహరిస్తూ,ప్రపంచ వనరుల మీద ఆధిపత్యం కోసం, ముఖ్యంగా ఆయిల్ నిక్షేపాల మీద ఆధిపత్యం కోసం ఆయిల్ నిల్వలు ఉన్న దేశాలపై ఆయా దేశాల సార్వభౌమాధికారాన్ని,అంతర్జాతీయ న్యాయ సూత్రాలను,ఐక్యరాజ్య సమితి నిబంధనలను ధిక్కరిస్తూ,ప్రపంచ దేశాలపై ఏకపక్షంగా దాడులు నిర్వహిస్తుందన్నారు.దానిలో భాగంగానే గతంలో ఇరాక్,వెనుజులా తదితర దేశాలపై దాడులు నిర్వహించిందన్నారు.ఇప్పుడు అమెరికా,ఇజ్రాయిల్ కలిసి ఇరాన్ పై ఏకపక్షంగా యుద్ధం చేస్తూ ఆ దేశ అధ్యక్షుడిని కుటుంబంతో సహా చంపడమే కాకుండా ఆ దేశ ముఖ్య నాయకత్వాన్ని,పసిపిల్లలను చంపిందన్నారు.ఈ యుద్ధం వలన ఆయా దేశాల ప్రజలే కాకుండా ప్రపంచ ప్రజలు కూడా ఇబ్బందులు పడే ప్రమాదం ఉందన్నారు. యుద్ధ ప్రభావం మన భారతదేశంపై కూడా పడుతుందన్నారు.ఇప్పటికే ఈ యుద్ధం పేరుతో గ్యాస్,డీజిల్,పెట్రోల్ కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తూ క్షేత్రస్థాయిలో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు.ఈ యుద్ధం ఇలాగే కొనసాగితే గ్యాస్,డీజిల్,పెట్రోల్ కొరతతో అన్ని రకాల వస్తువుల ధరలు పెరిగి సామాన్యుడు జీవించలేని దుర్భర పరిస్థితి ఏర్పడుతుందన్నారు. యుద్ధాన్ని వ్యతిరేకించవలసిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు

# గండీడ్‌లో సిటిజన్స్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

ప్రజా సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషించాలి -- నాయకుల సూచనలు

**గండీడ్, మార్చి 29 (అక్షర కలం):**



గండీడ్ మండలంలో సిటిజన్స్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ (జ౦వీజ) నూతన కమిటీని ఘనంగా, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో కమిటీ అధ్యక్షుడిగా రంగారెడ్డి పల్లి జె. వివేకానంద్, ఉపాధ్యక్షుడిగా హస్నాబాద్ చంద్రయ్యలను సభ్యులు ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ, ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించడంలో, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో పారదర్శకతను తీసుకురావడంలో ఈ కమిటీ కీలక బాధ్యత వహించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామ స్థాయి నుండి మండల స్థాయి వరకు ప్రజల సమస్యలను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. అదేవిధంగా సామాజిక న్యాయం, సమాన హక్కులు, పేదల సంక్షేమం వంటి అంశాలలో కమిటీ చురుకైన పాత్ర పోషించాలని, ప్రజలకు న్యాయం జరిగేలా కృషి చేయాలని నాయకులు ఆకాంక్షించారు. ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ చేరేలా పర్యవేక్షణ చేయడంలో కమిటీ సభ్యులు నిబద్ధతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గండీడ్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు, మాజీ ఎంపిటిసి కష్లాపూర్ ఎం. ఆశన్న, గండీడ్ గ్రామ ఉప సర్పంచ్ గుముడాల చెన్నయ్య, పగిడ్యాల్ గ్రామ సర్పంచ్ కర్రె కిష్టయ్య, డీబీఎస్‌యూ రాష్ట్ర నాయకులు గురుకుంట ఆనంద్, బాల్ రాజు, అటికె చిన్నయ్య, ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, కళాకారుల సంఘం మండల గౌరవ అధ్యక్షుడు చిట్లపల్లి మహేందర్, పారిశుధ్య కార్మిక సంఘం మండల అధ్యక్షుడు పెంటయ్య, వీఓఏ లావణ్య, గండీడ్ బాలుర ఉన్నత పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మణెమ్మ, గండీడ్ బాలికల ఉన్నత పాఠశాల చైర్మన్ ర్యాకం మొగులమ్మ, వార్డ్ సభ్యురాలు మోర అనిత తదితరులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మండల అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# రామాయణ విశిష్టతలు



**అక్షర కలం సిద్దిపేట, మార్చి 29:**

రామాయణం చదవడం రామాయణం లోని విషయాలను ఆచరించడం మన జీవితంలో చెప్పదగిన విషయమని మీ విశిష్ట గీతామృతము చాలా చక్కని విశ్లేషణతో మంచిగా ఉన్నదని అన్నారు. కే అతిథి రఘువీర్ ప్రతాప్ అన్నారు. మరో విశిష్ట అతిథి డాక్టర్ దాశరథులు బాలయ్య రామాయణం మనకు మార్గదర్శి అని వశిష్ట గీతామృతము చాలా చక్కగా సరళంగా సుందరంగా అచ్చు వేశారు.బాగా అర్థం అయ్యేలా ఉన్నదని అన్నారు. ఉత్సాహ రామాయణము మరియు శ్రీ వశిష్ట గీతామృతము పుస్తకాల ఆవిష్కరణ మహోత్సవము ప్రెస్ క్లబ్ లో జరిగింది. శ్రీవాణి సాహిత్య పరిషత్ అధ్యక్షులు పెందోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సిద్దిపేట సాహిత్యానికే గాయమంచి ప్రోత్సాహకము ఇస్తుంది. అని అన్నారు సిద్దిపేటలో వాళ్లకు ఖానాచి అని ఎంతో మంది కవులు తమ సాహిత్యాన్ని ప్రజలహితంగా రాస్తున్నారని అన్నారు . వ్యాఖ్యాతగా బెజగం శివయ్య, అద్భుతమైన వ్యాఖ్యాతిరంతో మాటల చమక్కులతో పద్యాలు శ్లోకాలు తో చాలా సభను రంజింప చేశారు.మరో వ్యాఖ్యాత బసవ కుమార్ రాజు కూడా చక్కని ప్రదర్శన చేసి పల్సబికులను ఆకట్టుకున్నారు బ్రిడ్జి గోపాల్ మంచి ఆధ్యాత్మిక ఉపన్యాసం ఇచ్చి రామాయణ విశిష్టతను తెలియజేశాడ రోజు వెంకటేశ్వర్లు మౌన స్వామి అబద్దాన్ని బండి కాడ అంజాగౌడ్ పాల్గొన్నారు. ఇట్టి సమావేశంలో సమీక్ష సమ్మేళనం జరిగింది.ఈ కార్యక్రమంలో తాటికొండ విష్ణుమూర్తి , కాల్వ రాజయ్య, అనిశెట్టి సతీష్, దుడుగు నాగ లత, ఇప్ప ఉమారాణి, గడ్డం బాలకిషన్, అల్లా అశోక్ కుమార్ పాల్గొన్నారు.

# అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన సదస్సు



**అక్షర కలం సిద్దిపేట మార్చి 29:**

సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ట్రాఫిక్ ఎస్ఐ విజయ్ భాస్కర్ సిద్దిపేట పట్టణంలోని టాక్సీ ఓనర్స్ అండ్ డ్రైవర్ అసోసియేషన్ సభ్యులకి రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ రూల్స్ గురించి వివరించడం జరిగింది, ఇందులో భాగంగా టాక్సీ ఎట్టి పరిస్థితుల్లో మద్యం సేవించి నడపకూడదని, ప్రయాణించేటప్పుడు సీట్ బెల్ట్ కచ్చితంగా ధరించాలని, అతివేగంగా వాహనాలు నడిపి ప్రమాదాలు గురి కావద్దని, మీ ప్రాణాలతో పాటు టాక్సీలో ప్రయాణించే ప్రయాణికుల ప్రాణాలు కూడా మీ చేతిలో ఉంటాయి కాబట్టి గమ్యస్థానం చేరేవరకు జాగ్రత్తగా వాహనాలు నడపాలని, ప్రతి ఒక్కరూ మీ యొక్క వాహనానికి సంబంధించిన డాక్యుమెంట్స్ ఎప్పుడూ అందుబాటులోనే ఉంచుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ కానిస్టేబుల్ అఖిల్, మహేష్ టాక్సీ ఓనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అబ్బు రమేష్ మరియు డ్రైవర్స్ పాల్గొన్నారు.

# మద్యం తాగి వేధిస్తున్న కుమారులపై ఫిర్యాదు చేసిన తల్లిదండ్రులు

**అక్షర కలం సిద్దిపేట మార్చి 29:**



నిత్యం మద్యం తాగి వచ్చి, తల్లిదండ్రులను తిడుతూ, చంపుతామని బెదిరిస్తున్న కుమారులపై తల్లిదండ్రులు ఫిర్యాదు చేసిన ఘటన దుబ్బాక పట్టణంలో ఆదివారం జరిగింది. దుబ్బాక సీఐ రాజేష్ తెలిపిన వివరాల ప్రకారం పట్టణానికి చెందిన కంచం కనకయ్య, రాజవ్వ దంపతులకు ముగ్గురు కుమారులు నరేష్, స్వామి, ఎల్లం, ఒక కుమార్తె కవిత ఉన్నారు.వీరికి ఒక ఇల్లు తో పాటు ఆరు ఎకరాల వ్యవసాయ భూమి ఉంది.రెండవ కుమారుడు స్వామి, మూడవ కుమారుడు ఎల్లం ప్రతిరోజూ మద్యం సేవించి, తల్లిదండ్రులను ఇష్టం వచ్చినట్లు దూషిస్తూ, ఇంట్లో నుంచి వెళ్లిపోవాలని, లేదంటే చంపుతామని బెదిరిస్తున్నట్టు తల్లిదండ్రులువాపోయారు.గతంలో ఇలాంటి బెదిరింపులకు పాల్పడితే అప్పటి దుబ్బాక సీఐ వారి కుమారులను పోలీస్ స్టేషన్కు పిలిపించి, కౌన్సిలింగ్ కూడా ఇచ్చారు. అయినప్పటికీ కుమారుల వేధింపులు ఆగలేదు. ఈ క్రమంలో వారి వేధింపులు భరించలేక, ప్రాణభయంతో ఆ వృద్ధ తల్లిదండ్రులు బతుకుదెరువు కోసం నాలుగు రోజుల క్రితం సిద్దిపేటకు వెళ్లి, అక్కడి రోడ్లమీద నివాసమున్నారు. రెండు రోజుల క్రితం వృద్ధ తల్లిదండ్రులు స్థానికుల సహాయంతో సిద్దిపేట పోలీస్ కమిషనర్ కార్యాలయంలో కొడుకుల వేధింపులు భరించలేకపోతున్నామని, తమకు ప్రాణహాని ఉందంటూ ఇద్దరు కుమారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఫిర్యాదు చేశారు. దీనితో సిద్దిపేట సిపి రష్మీ పెరుమాళ్ ఆదేశాల మేరకు ఆదివారం దుబ్బాక సర్కిల్ కార్యాలయంలో సిఐ టి.రాజేష్, ఎస్సై కీర్తి రాజు ఆధ్వర్యంలో వృద్ధ తల్లిదండ్రులను, వేధిస్తున్న ఇద్దరూ కొడుకులను పిలిపించి, వారికి కౌన్సిలింగ్ ఇప్పించారు.అనంతరం తల్లిదండ్రులను వారింటికి చేర్చారు. తల్లిదండ్రులను వేధిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కుమారులను హెచ్చరించారు. సిపి ఆదేశాల మేరకు ముగ్గురు కుమారులపై, కుమార్తెపై కేసు నమోదు చేసినట్లు సీఐ రాజేష్ తెలిపారు.

# 4 ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన

**అక్షర కలం సిద్దిపేట మార్చి 29:**



బొప్పాపూర్ గ్రామంలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల సమస్యకు ఈరోజు పరిష్కారం లభించింది. గ్రామ సర్పంచ్ మాధవనేని భాను ప్రసాద్ ఆధ్వర్యంలో 4 మంది లబ్ధిదారుల ఇళ్లకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించబడింది.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం కేటాయించిన నిధులతో ఇళ్లు నిర్మించడానికి లబ్ధిదారులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటూ, ఈ సమస్య గత ఒక సంవత్సరం నుంచి పెండింగ్‌లో ఉంది. ఈ విషయాన్ని గమనించిన సర్పంచ్ స్వయంగా ముందుకు వచ్చి, కొంతమంది స్నేహితులు మరియు సహకారులతో కలిసి కేటాయించిన బడ్జెట్‌లోనే ఇళ్లు నిర్మించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారు.లబ్ధిదారులు:గవ్వల మమత, దుంపలపల్లి కల్పన, బొట్ల వజ్రవ్వ, ఈదుగల్ల బాబు వారి ఇళ్లకు ఈరోజు సర్పంచ్ చేతుల మీదుగా శంకుస్థాపన జరగడంతో లబ్ధిదారుల్లో ఆనందం వెల్లివిరిసింది. వారి సొంత ఇంటి కల నెరవేరే దిశగా ఇది ఒక ముఖ్యమైన అడుగుగా నిలిచింది.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోనాపురం పద్మ గారు, వార్డు సభ్యులు బండమీది క్రాంతి, పర్స పర్శరాములు, గవ్వల బుజ్జి, సీనియర్ నాయకులు అరిగే కృష్ణ గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శాంతి ర్యాలీకి భారీగా జన సమితి నేతలు

**హైదరాబాద్ : మార్చి 29, ( అక్షర కలం న్యూస్ ):**

ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని నిలిపివేయాలని, యుద్ధం వద్దు ..శాంతి ముద్దు, సామ్రాజ్యవాదం నశించాలి, ప్రపంచశాంతి వర్ధిల్లాలి వంటి నినాదాలతో చార్మినార్ ప్రాంతమంతా మార్మోగింది. యుద్ధ వ్యతిరేక కమిటీ ఆధ్వర్యంలో చార్మినార్ నుంచి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ వరకు చేపట్టిన శాంతి ర్యాలీలో తెలంగాణ జన సమితి నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. చార్మినార్, మదీనా, అఫ్జల్గంజ్, బేగంబజార్, మొజం జాయి మార్కెట్ మీదుగా ఈ శాంతి ర్యాలీ ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ కి చేరుకుంది. తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం నేతృత్వంలో జరిగిన ఈ శాంతి ర్యాలీలో గ్రేటర్ హైదరాబాద్ తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ఎం నరసయ్య, ప్రధాన కార్యదర్శి బట్టల




రామచందర్, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు చంద్రగిరి సత్యనారాయణ, మైనార్టీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ అబ్రార్, నగర వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ అఫ్జల్, జన సమితి సీనియర్ నాయకులు జైపాల్ రెడ్డి, బాలరాజు, జహీర్,



మురళి, లక్ష్మణ్, సుధాకర్, రసూల్, జస్వంత్, సురేష్, రవికాంత్, మాణిక్యం, కన్నయ్య, రాజు, పద్మ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించి సురక్షితమైన ప్రయాణం చేయండి: వైరా ఏసీపీ





**అక్షర కలం/ వైరా :**

ద్విచక్ర వాహనదారుల ప్రాణ రక్షణ కోసం ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని వైరా ఏసీపీ సారంగపాణి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సురక్షితమైన ప్రయాణాలను ప్రోత్సహించేందుకు వైరా డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో అరైవ్ ఆలైవ్ కార్యక్రమంలో హెల్మెట్ అవగాహన ర్యాలీ వైరా పట్టణంలో నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించే ఉద్దేశ్యంతో "హెల్మెట్ ఆన్.. లైఫ్ ఆన్" వంటి నినాదాలతో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచుతూ, ప్రమాదాల సమయంలో తల గాయాలు కాకుండా హెల్మెట్ ఎలా రక్షిస్తుందో ఈ ర్యాలీ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా వైరా ఏసీపీ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనంపై వెళ్లేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించి సురక్షితమైన ప్రయాణం చేయాలన్నారు. మనకోసం, మన ఇంటి వాళ్లు ఎదురు చూస్తుంటారని, మన ప్రాణాలు మన కుటుంబానికి ఎంతో ముఖ్యమని గుర్తించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బందికి ఏసీపీ చేతుల మీదుగా హెల్మెట్ పంపిణి చేశారు. కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ వెంకటప్రసాద్, ఎస్సై లు రామారావు, సూరాజ్, వెంకటకృష్ణ, వీరేందర్ పాల్గొన్నారు.

## బీసీల జనాభా లెక్కలు తేలా కే పార్లమెంట్, అసెంబ్లీ స్థానాలను పెంచాలి.

**– బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్ ;**



**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, మార్చ్,29)**

నారాయణ పేట్ జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ భవన్ లో బీసీ జాగృతి సేన జిల్లా అధ్యక్షుడు ఎడ్ల కుర్మయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశం లో బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ75సంవత్సరాలుగా రాజకీయంగా అన్యాయానికి గురైన బీసీలకు చట్టసభలలో రిజర్వేషన్ లు కల్పించకుండా 2021జనాభా ప్రకారం లోక్ సభ, అసెంబ్లీ స్థానాలను పెంచితే మరో వంద సంవత్సరాలైన బీసీలకు పాలనలో భాగస్వామ్యం దక్కదని అన్నారు. మే నెల నుండి కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న దేశ జనాభా గణన లో బీసీ కులాల గణన చేపట్టి జనాభా నిస్పతిన చట్ట సభలలో బీసీలకు మరియు బీసీ మహిళలకు రిజర్వేషన్ లను కల్పించిన తర్వాతే పార్లమెంట్, అసెంబ్లీ స్థానాలను పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ తీరును చూస్తుంటే పార్లమెంట్ స్థానాల పెంచడం లో దేశం లోనిదక్షిణ ప్రాంతానికి అన్యాయం చేసేలా కన్పిస్తున్న దని అనుమానం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో బీసీ జాగృతిసేనరాష్ట్రఉపాధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, జిల్లా అధ్యక్షులు ఎడ్ల కుర్మయ్య,, జిల్లా ఉపాధ్యక్షుడు వీరేష్ రజక వెంకట్ రాములు తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికకు సంబంధించిన ఘటనలో 07 మంది నిందితులు రిమాండ్: జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, మార్చ్,29)**



మద్దూరు మండలం మోమినపుర్ గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మైనర్ బాలికకు సంబంధించిన ఘటనలో మొత్తం 7 మంది నిందితులను పోలీసులు రిమాండ్‌కు పంపినట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు ఎ1 చండేపల్లి స్వామి ప్రభుత్వ ఉపాధ్యాయుడు, పెదిరపాడు గ్రామానికి చెందిన ఇతను తన అధికారాన్ని దుర్వినియోగం చేసి బాలికతో అనుచితంగా ప్రవర్తించినట్లు సీసీ కెమెరాలలో నమోదు కాగా అట్టి సీసీ కెమెరాలు ఎ2 గుర్నాథ్ రెడ్డి ప్రభుత్వ ఉపాధ్యాయుడు, ఏర్పాటుచేసి ఆ వీడియోను ఎ3 కర్ని చెన్నకేశవులు, ప్రభుత్వ, ఉపాధ్యాయుడు దాచిపెట్టి ఇతర నిందితులు ఎ4 గుల్ల రవికుమార్, ఎ5 బి ఆనంద్, ఎ 6 విజయ్ కుమార్, ఎ 7 మేకల రవి, సాక్ష్యాలను దాచిపెట్టడం, వీడియోను అనధికారికంగా పంచుకోవడం అదే గ్రామంలో డబ్బులకు రాజీ ప్రయత్నాలు చేయడం వంటి చర్యలకు పాల్పడినట్లు తెలిపారు. ఈ కేసు విచారణ డీఎస్పీ నల్లపు లింగయ్య చేపట్టగా అట్టి మైనర్ బాలిక పై ప్రధాన నిందితుడు పాలు మార్లు అత్యాచారానికి పాల్పడినాడని విచారణలో వెల్లడైంది, అతనిపై, అతనికి సహకరించిన వ్యక్తులపైపోక్సో, ఐటీ, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టాల కింద కేసులు నమోదు చేసి సీసీ కెమెరాలు, మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని మొత్తం 7 మందిని రిమాండ్‌కు పంపడం జరిగిందని ఎస్పీ తెలిపారు. నారాయణపేట జిల్లాలో, విద్యాసంస్థల్లో విద్యార్థులు భద్రత అత్యంత ప్రాధాన్యతగా భావిస్తున్నామని, ఇలాంటి ఘటనలు ఎక్కడైనా జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని లేదా అత్యవసర సమయంలో డయల్ 100 కి లేదా 112,1098 కి తెలియజేయాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. సమస్యలను చట్టపరంగా పరిష్కరించకుండా స్వయంగా రాజీ ప్రయత్నాలు చేయడం లేదా నేరాలను దాచిపెట్టడం వంటి చర్యలకు పాల్పడితే తీవ్రమైన నేరాలుగా పరిగణించి అట్టి వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

## మహిళలను అక్షరాసులుగా తీర్చి దిద్దడమే లక్ష్యం



**అక్షర కలం సిద్దిపేట మార్చి 29:**

మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్ది వారిలో ఆత్మవిశ్వాసం నింపడమే లక్ష్యమని ఐకెపి ఎపిఎం శ్రీనివాస్ తెలిపారు. జిల్లా వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా మహిళా సంఘాల సభ్యులకు ఉల్లాస్ పరీక్షలు నిర్వహించారు. అంకెలజ్ఞానం జీవన నైపుణ్యాల పై అవగాహన కల్పించే ఈ పరీక్ష పత్రాలను జాతీయ ఓపెన్ స్కూల్ కు పంపనున్నారు. ఉత్తీర్ణులైన వారికి ధృవపత్రాలు అందజేస్తామని పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆయన కోరారు.

## చిన్నకోడూరు మండల ఏ మ్ సి చైర్మన్ గా మీసం మహేందర్ యాదవ్ నియామకం

**పార్టీ కోసం కష్టపడ్డ నాయకున్ని గుర్తించిన కాంగ్రెస్ పార్టీ**

**చిన్నకోడూరు మార్కెట్ ఆఫీస్ లో ఛార్జ్ తీసుకున్న మీసం మహేందర్ యాదవ్**

**అక్షర కలం సిద్దిపేట మార్చి 29:**

కష్టపడ్డ నాయకులకు తగిన గుర్తింపు ఉంటుందని మరోసారి నిరూపించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్దిపేట నియోజకవర్గం చిన్నకోడూరు మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన మీసం మహేందర్ యాదవ్ పార్టీకి,కష్టంలో కార్యకర్తలకు తోడుగా ఉంటు ఒక నీకారసైనా కార్యకర్తగా, నాయకునిగా పార్టీ పెద్దల ఆదేశాల మేరకు పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటు అధికారం వున్నా లేకున్నా పార్టీ జెండా మోస్తూ పార్టీ సిద్ధాంతలా మేరకు పని చేస్తూ కార్యకర్తలు అందరినీ కలుపుకొని ముందుకు వెళుతు నిజాయితీ గల డైనమిక్ లీడర్ గా పేరు తెచ్చుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మీసం మహేందర్ కు , మార్కెట్




కమిటీ చైర్మన్ పదవి వరించడం పట్ల మండలం లోని కార్యకర్తలు, నాయకులు పేద్ద ఎత్తున సంబరాలు చేసుకుంటున్నారు. పార్టీ ఎదుగుదల కు కృషి చేసిన ప్రతి కార్యకర్తకు సరైన సమయంలో ఉన్నత పదువులు ఇచ్చి గుర్థిస్తుందని ఈ నియామకం ద్వారా అర్ధమైందన్నారు. ఈ సందర్భంగా ఈ రోజు మీసం మహేందర్ యాదవ్ చిన్నకోడూరు మార్కెట్ కమిటీ ఆఫీస్ లో చైర్మన్ గా సంతకం చేసి ఛార్జ్ తీసుకోవడం జరిగింది. అంతేకాకుండా ఈ అవకాశం కల్పించిన ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జ్ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి, ఉమ్మడి జిల్లా పెద్దలు దామోదర్ రాజా నర్సింహ,జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్,డైనమిక్ లీడర్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లీ హన్మంత రావు ఉమ్మడి జిల్లా పెద్దలు జగ్గారెడ్డి,నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణకు మండల కార్యకర్తలకు,నాయకులకు, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## టిడిపికి పూర్వవైభవం తీసుకురావడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలి

**అక్షర కలం సిద్దిపేట మార్చి 29:**

సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జ్ పాశి కంటి సత్యం మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా లో టిడిపి పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని సిద్దిపేట నియోజకవర్గ టిడిపి పార్టీ ఇంచార్జి పాశికంటి సత్యం పిలుపునిచ్చారు. ఆదివారం టిడిపి పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని కాంచిట్ చౌరస్తా వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో టిడిపి పార్టీ ఏ దశలో ఉందో తెలంగాణ రాష్ట్రంలో కూడా పూర్వ వైభవం తేవడానికి కార్యకర్తలు పని చేసే సమయం ఆసన్నమైంది అన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తెలంగాణ రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకునే పార్టీ తెలుగుదేశం పార్టీ అని కొనియాడారు. పేదల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసే టిడిపి పార్టీని ప్రజలందరూ ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో



నాయకులు వెంకటేశ్వరరావు, ఎండి గౌస్ మియా, మల్లేశం,సతీష్ గౌడ్, యాదగిరి, సత్యనారాయణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఏడుపాయలవన దుర్గ భవాని మాతను దర్శించుకున్న కలెక్టర్ దంపతులు....







**కొల్చారం, మార్చి 29(అక్షరకలం):-**

మంజీరా నదీ తీరాన వెలసిన అత్యంత మహిమాన్విత క్షేత్రం ఏడుపాయల వనదుర్గా భవానీ ఆలయం. కలెక్టర్ భక్తుల కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం వన దుర్గ భవాని మాతఆ దుర్గామాత ఆశీస్సులతో జిల్లాలో ప్రజలందరూ అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలి. కలెక్టర్ దంపతులకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన ఆలయ కార్యనిర్వాహణాధికారి, అర్చకులు,ఏడుపాయల వన దుర్గ భవాని మాతను జిల్లా కలెక్టర్ దంపతులు ఆదివారం దర్శించుకున్నారు. మంజీరా నదీ తీరాన వెలసిన అత్యంత మహిమాన్విత క్షేత్రం ఏడుపాయల వనదుర్గా భవానీ ఆలయం అని. భక్తుల కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం వన దుర్గ భవాని మాత అని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. ఏడుపాయల దుర్గామాతను మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ఈవో వీరేశం, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారి పేర ప్రత్యేక పూజ నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో మెదక్ జిల్లాలో ఏడుపాయల దుర్గా భవానీ దేవత యొక్క అత్యంత గౌరవనీయమైన మందిరంగా పేర్కొన్నారు . కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా విరాజిల్లుతూ ఈ ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటారని అన్నారు. మామూలు రోజుల్లో ఒక మాదిరిగా ఉండే భక్తుల రద్దీ ఆదివారాలలో అధిక సంఖ్యలో భక్తులు తాకిడికనుగుణంగా సకల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా భక్తులకు సౌకర్యాలు ఆలయ పరిసర ప్రాంతాలు పరిశుభ్రతంగా ఉంచడంలో నిర్వాహకుల సేవలను కలెక్టర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఈవో వీరేశం సిబ్బంది శ్రీనివాస్, అర్చకులు పాల్గొన్నారు.

## వైభవంగా సీతారాముల రథోత్సవం

పెద్ద శంకరంపేట్. మార్చి 29.( అక్షర కలం) శ్రీరాముల ఉత్సవాలను పురస్కరించుకొని పెద్ద శంకరంపేట లో శనివారం అర్ధరాత్రి నుండి ఆదివారం వేకువజామున వరకు శ్రీ సీతారాముల రథోత్సవం అంగరంగ వైభవంగా రమనీయంగా నిర్వహించారు. వ్రతం ముందు వేద బ్రాహ్మణులచే హోమం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీతారాముల లక్ష్మణ విగ్రహాలను వ్రతంపై ఉంచి పట్టణ పురవీధుల గుండా రతాన్ని ఊరేగించారు. గతంలో కాశయ్య జండాలతో రకరకాల పూలతో పాటు, మామిడి



తోరణాలతో అందంగా అలంకరించారు. యువకులు పెద్దలు జైశ్రీరామ్, జై జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ స్థానిక రామాలయం నుండి పట్టణ పూర వీధుల గుండా భవాని మాత ఆలయ కమాన్ వరకు రతాన్ని ఊరేగించారు. మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి మంగళహారతుల తో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గుజ్జరి కనకరాజు, కందుకూరి రవీందర్, ఆలయ కమిటీ సభ్యులు మురళి పంతులు, సుభాష్ గౌడ్, రాగం సిద్దు, గంగారెడ్డి, అన్నారు సత్యనారాయణ, గడ్డం మల్లేశం, గ్రామ పెద్దలు ఆయా కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

